ప్రజాశక్తి

మంగళవారం 2 సెప్టెంబర్ 2025 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

4 లైన్లు.. 16 ఏళ్లు..!

- నాలుగు ప్రభుత్వాలు మారినా కొలిక్కిరాని పనులు
- గుంతలమయమైన రోడ్లపై ప్రయాణికుల అవస్థ
- తరచూ ప్రమాదాలతో బెంబేలు

అసంపూర్తిగా ఉన్న రోడ్డు

గుంతలమయంగా ఉన్న రోడ్డు

నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణానికి గ్రహణం వీడటంలేదు. దాదాపు 16 ఏళ్ల క్రితం నిర్మాణం ప్రారంభించారు. నాలుగు ప్రభుత్వాలు మారినా రోడ్డు పూర్తికాలేదు. గత ప్రభుత్వంలో ఏ రోడ్డూ బాగుపడలేదు. కూటమి ప్రభుత్వంలోనైనా రోడ్డు నిర్మాణం పూర్తయ్యేనా? అంటూ ప్రజలు పెదవి విరుస్తున్నారు. తెనాలి-చందోలు మార్గంలో పెదరావూరు నుంచి ఆటోనగర్ వరకూ చేపట్టిన నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణం దుస్థితి ఇలా ఉంది..

ప్రజాశక్తి-తెనాలి

2009లో కాంగ్రెస్ ప్రభుత్వంలో నాదెండ్ల మనోహర్ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో తెనాలి-చందోలు మార్గంలో పెదరావూరు నుంచి నందివెలుగు వరకు నాలుగు లైన్ల రోడ్డు విస్తరణకు ప్రతిపాదించారు. నిర్మాణం ప్రారంభించాక వివిధ కారణాలతో రోడ్డు విస్తరణను ఆటోనగర్ వరకే పరిమితం చేశారు. మనోహర్ హయాంలో పెదరావూరు నుంచి తెనాలి ఆర్టీసీ బస్టాండ్ వరకు తూర్పు, పడమర కాల్వలకు రీటెయినింగ్ వాల్స్ నిర్మించి, రోడ్డు నిర్మాణం మాత్రం వైకుఠపురం వరకూ పూర్తిచేశారు. అక్కడి నుంచి బస్టాండ్ వరకూ కొంత మేర నిర్మాణం సాగింది. అనంతరం 2014 ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రాగా ఎమ్మెల్యేగా ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలిచారు. రోడ్డు విస్తరణ అంచనాలను పెంచి, బస్టాండ్ నుంచి వివిఎస్సార్ కళాశాల వరకూ రిటెయినింగ్ వాల్స్, రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేశారు. తెనాలి విజయవాడ మార్గంలో ఎడమవైపు రోడ్డును కఠెవరం వరకూ పూర్తి చేశారు. కాగా కుడివైపు రోడ్డు నిర్మాణం, రిటెయినింగ్ వాల్స్ నిర్మాణం నిలిచిపోయింది.

2019లో వైసిపి అధికారంలోకి రాగా ఎమ్మెల్యేగా అన్నాబత్తుని శివకుమార్ ▶ 2లో

బాధితులతో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

తురకపాలెంలో చావు భయం

- మృతుల కుటుంబాలకు సిపిఎం పరామర్శ
- బాధితులకు రూ.25 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్
- పారిశుధ్యంపై నిర్లక్ష్యం

పూడిక తీయని కాల్వలు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు రూరల్ మండలంలోని, తురకపాలెంలో ఇటీవల వరుసగా సంభవిస్తున్న అంతుచిక్కని మరణాలు కలవరపెడుతున్నాయి. దీంతో గ్రామ ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. ఎప్పుడు ఏం జరుగుతుందో అర్థం కాక ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బతుకుతున్నారు. ఈ క్రమంలో గ్రామాన్ని సిపిఎం బృందం సోమవారం సందర్శించింది. మృతుల కుటుంబ సభ్యులను నాయకులు పరామర్శించి, మృతికి గల కారణాలను తెలుసుకునే ప్రయత్నం చేశారు. 35 నుండి 55 ఏళ్ల మధ్య వయస్సులో ఉన్న 30 మంది రెండు నెలల కాలంలో మరణించారు. జ్వరం, శ్వాస సంబంధ సమస్యలు, ఒంటిపై గడ్డలు రావటం వంటి కారణాలతో హాస్పిటల్‌కు వెళ్లటం, రెండ్రోజుల్లో తగ్గిందని ఇంటికి రావటం, మళ్లీ అనారోగ్యంతో హాస్పిటల్‌కు వెళ్లి మృత్యువాత పడటం ఆ గ్రామంలో సర్వసాధారణమైందని మృతుల కుటుంబీకులు వాపోయారు.

అనంతరం సిపిఎం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వై.నేతాజి మాట్లాడుతూ గ్రామంలోని ఎస్సీ కాలనీలోనే అత్యధిక మరణాలు సంభవించాయన్నారు. రెండు, మూడు సార్లు వైద్య బృందాలు గ్రామాన్ని సందర్శించినా మృతికి గల స్పష్టమైన కారణాలు తెలియట్లేదన్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, ఉన్నత స్థాయి బృందాలతో తగిన కారణాలను పరిశీలించాలన్నారు. ఏడాదిన్నర కాలంలోనే ఆ గ్రామంలో సుమారు వంద మరణాలు సంభవించాయని, ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారని, ప్రభుత్వం అక్కడి ప్రజలకు విశ్వాసం కల్పించే చర్యలు ▶ 2లో

ఎంఇఓ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు

పదో తరగతి ధ్రువపత్రాలు మాయం

ఎంఇఓ కార్యాలయం వద్ద విద్యార్థుల తల్లిదండ్రుల ఆందోళన

ప్రజాశక్తి - మంగళగిరి

మండలంలోని ఆత్మకూరులోని నిర్మల హైస్కూల్‌లో పదో తరగతి విద్యార్థుల ధ్రువపత్రాలు గల్లంతు వ్యవహారం బయటపడింది. దీనిపై విద్యార్థుల తల్లిదండ్రులు ఎంఇఓ కార్యాలయం వద్ద సోమవారం నిరసన చేపట్టారు. 2024-2025 సిబిఎస్ఇ సిలబస్ పదో తరగతి పరీక్షలు రాసిన 82 మందికి సంబంధించిన ధ్రువపత్రాలు స్కూల్ నుండి మాయమయ్యాయని విద్యార్థులు, తల్లిదండ్రులు మంగళగిరిలోని మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం వద్దకు చేరుకున్నారు. ఇంటర్మీడియట్ తరగతులు మొదలై మూణ్ణెల్లు గడుస్తున్నా తమ పిల్లలను కాలేజీలలో జాయిన్ చేసేందుకు కాలేజీలకు వెళ్లగా ▶ 2లో

థింక్ 4 ఎపి ఆధ్వర్యంలో

నేడు 'విద్యుత్ రంగంపై సమాలోచన'

ప్రజాశక్తి - విజయవాడ

థింక్ 4 ఎపి ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 10.30 గంటలకు 'విద్యుత్ రంగంపై సమాలోచన' కార్యక్రమం జరుగుతుంది. విజయవాడ రాఘవయ్య పార్క్ సమీపంలోని బాలోత్సవ భవనం 2వ అంతస్థులో జరిగే ఈ కార్యక్రమంలో పూణేలోని ఎనర్జీ గ్రూప్ ప్రయాస్ సభ్యులు ఎన్.శ్రీకుమార్, హైదరాబాద్‌కు చెందిన విద్యుత్ రంగ నిపుణులు ఎం.వేణుగోపాలరావు, పిడిఎఫ్ మాజీ ఎంఎల్‌సి కె.ఎస్.లక్ష్మణరావు, పలు ప్రజా సంఘాల రాష్ట్ర నాయకులు మాట్లాడతారు.

సాగర్‌కు కొనసాగుతున్న నీటి ఉధృతి

2 లో

సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ నాగలక్ష్మి

15 నాటికి ఇళ్ల నిర్మాణం పూర్తవ్వాలి : కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో ప్రధానమంత్రి అవాస్ యోజన పథకం ద్వారా నిర్దేశించిన 11,049 ఇళ్ల నిర్మాణాలను పూర్తిచేసి సెప్టెంబరు 15వ తేదిన లబ్ధిదారులు గహప్రవేశాలకు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో సంయుక్త కలెక్టర్ ఎ.భార్గవతేజతో కలసి గృహ నిర్మాణం, డిస్ట్రిక్ వాటర్‌ప్లాన్, గ్రామ, వార్డు సచివాలయం, ఉపాధి హామీ పథకం, స్వామిత్వ, అంశాలపై మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ఇతర మండలస్థాయి అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా ఈనెల 15వ తేదిన 3 లక్షల ఇళ్లు ఒకేసారి గృహప్రవేశాలు చేయాలని నిర్ణయించారని, దీనిలో జిల్లాకు 11,049 ఇళ్లు లక్ష్యం నిర్దేశించారని చెప్పారు. జిల్లాకు నిర్దేశించిన లక్ష్యంలో ఇప్పటికే దాదాపు 7 వేల ఇళ్లు పూర్తయ్యాయని, మిగతావి వివిధ దశల్లో ఉన్నాయని చెప్పారు. పెండింగ్ పనులు పూర్తి చేసేలా నిరంతరం పర్యవేక్షించాలని, నిర్మాణాలు పూర్తయిన ఇళ్ళలో లబ్ధిదారులు నివసించేలా ▶ 2లో

సాగర్‌కు కొనసాగుతున్న నీటి ఉధృతి

ప్రజాశక్తి - విజయపురిసౌత్ : నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు వరద నీటి ప్రవాహం కొనసాగుతోంది. సోమవారం సాగర్ 26 గేట్ల ద్వారా నీటిని విడుదల చేశారు. 14 గేట్లను 5 అడుగుల వరకు, 12 గేట్లను 10 అడుగుల వరకు ఎత్తి 278160 క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం జలాశయం నుంచి సాగర్‌కు 311127 క్యూసెక్కులు వస్తుండడంతో సాగర్ నుండి మొత్తం ఔట్ ఫ్లోగా 327953 క్యూసెక్కుల విడుదల చేస్తున్నారు. కుడి కాల్వకు 9500 క్యూసెక్కులు, ప్రధాన జల విద్యుత్ కేంద్రానికి 32967, ఎస్-ఎల్‌బిసికి 1800, వరద కాల్వకు 300 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. సాగర్ నీటిమట్టం 586.00 అడుగుల వద్ద ఉండగా ఇది 300.3200 టీఎంసీలకు సమానం.

ప్రజాశక్తి - రెంటచింతల : మండలంలోని సత్రశాల వద్ద కృష్ణానదిపై నిర్మించిన నాగార్జునసాగర్ టైల్‌పాండ్ విద్యుత్ ప్రాజెక్టుకు భారీగా వరద నీరు పోటెత్తుతోంది. ప్రాజెక్టు 20 గేట్లకు గాను 19 గేట్లను 3.5 మీటర్ల మేర ఎత్తి పులిచింతలకు 3,41,297 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. సోమవారం సాయంత్రం 6 గంటల వరకు ఎగువన ఉన్న నాగార్జునసాగర్ నుంచి 3,11,211 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. రిజర్వాయర్ నీటి మట్టం 74.47 మీటర్ల వద్ద ఉండగా ఇది 6.3 890 టీఎంసీలకు సమానం. ప్రమాద హెచ్చరికగా గంటలు మోగిస్తున్నామని, విద్యుత్ ఉత్పత్తిని పూర్తిగా నిలిపేశామని ఎస్ఇ వెంకటరమణ తెలిపారు.

పదో తరగతి ధ్రువపత్రాలు మాయం

(మొదటి పేజీ తరువాయి)

ధ్రువపత్రాలు లేని కారణంగా అడ్మిషన్ నిరాకరిస్తున్నారని, తమ పిల్లల భవిష్యత్తు ప్రమాదంలో పడిందని తల్లిదండ్రులు వాపోయారు. దీనిపై అధికారులు సత్వరం చర్యలు తీసుకుని న్యాయం చేయాలని కోరారు. తెనాలి డివిజన్ విద్యాశాఖ అధికారి జి.శాంతకుమారి మాట్లాడుతూ నిర్మల హైస్కూల్లో సిబిఎస్ఇ సిలబస్ సంబంధించిన పదో తరగతి సర్టిఫికెట్లు పోస్టులో స్కూలుకు వచ్చాయని, వాటిని బోధనేతర సిబ్బంది తీసుకున్నారని తెలిపారు. స్కూల్ యాజమాన్యం ఢిల్లీకి వెళ్లి సిబిఎస్ఇ బోర్డుకు తెలియజేసి సర్టిఫికెట్లు తేవాలన్నారు. ఈ మొత్తం అంశంపై జిల్లా ఉన్నత విద్యాధికారి దృష్టికి తీసుకెళ్తానన్నారు.

15 నాటికి ఇళ్ల నిర్మాణం పూర్తవ్వాలి : కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి)

అవగాహన కల్పించాలని, లే అవుట్లలో అవసరమైన మౌలిక సౌకర్యాలపై ప్రతిపాదనలు అందించాలని చెప్పారు. ప్రధానమంత్రి అవాస్ యోజన 2.0 పథకం ద్వారా ఇళ్లు నిర్మించుకోవటానికి ఆసక్తి ఉన్న వారి నుంచి దరఖాస్తులు స్వీకరించాలన్నారు. భూగర్భ జలాల పెంపుదలకు నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం విలేజ్ వాటర్ యాక్షన్ ప్లాన్‌ను అందించాలని, ప్రభుత్వ కార్యాలయాల్లో రికార్డులను ఈటీపీఎస్‌లో ప్రతిరోజూ నిర్దేశించిన లక్ష్యాల మేరకు నమోదు చేయాలని అన్నారు. గ్రామ, వార్డు సచివాలయాలు సంబంధించి కౌసలం సర్వేను పూర్తి చేయాలని, వాట్సప్ గవర్నన్స్ పై ప్రజలకు అవగాహన కోసం ర్యాలీలు నిర్వహించాలని సూచించారు. స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని పూర్తి చేయాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా మొక్కలు నాటటం, అవెన్యూ ప్లాంటేషన్, ఫౌడర్ ప్లాంటేషన్, పశువుల పాకలు నిర్మాణాలు పూర్తి చేయాలని, స్వామిత్వ ద్వారా గ్రామాల్లో జరుగుతున్న సర్వే పనులను వేగవంతం చేయాలని అన్నారు. సమావేశంలో సీపీఓ శేషశ్రీ, డీఆర్డీఏ, గృహ నిర్మాణం, డ్వామా పీడీలు టీవీ విజయలక్ష్మీ, ప్రసాదు, శంకర్, డీపీఓ సాయికుమార్, భూగర్భజలవనరుల శాఖ ఉపసంచాలకులు వందనం పాల్గొన్నారు.

జిపిఆర్ఎస్‌కు 10 అర్జీలు

ప్రజాశక్తి - తెనాలి : మున్సిపల్ ఇన్‌ఛార్జి కమిషనర్‌గా మున్సిపల్ ఇంజినీర్ కె.శ్రీకాంత్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం తన చాంబర్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించి అర్జీలు స్వీకరించగా 3 అర్జీలు దాఖలయ్యాయి. సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏడు అర్జీలు దాఖలయ్యాయి. వాటిలో వైద్య ఆరోగ్య విభాగానికి సంబంధించి రెండు, రెవెన్యూ, పోలీస్, విద్యాశాఖ, మున్సిపల్, పంచాయతీ రాజ్ విభాగాలకు సంబంధించి ఒక అర్జీ చొప్పున దాఖలైనట్లు అధికారులు చెప్పారు.

తురకపాలెంలో చావు భయం

(మొదటి పేజీ తరువాయి)

చేపట్టాలని కోరారు. మృతుల కుటుంబాలు పెద్ద దిక్కును కోల్పోయాయని, ఒక్కొరూ ఆసుపత్రి ఖర్చులు రూ.ఐదారు లక్షలు వెచ్చించినా ఫలితం దక్కలేదని చెప్పారు. 60 ఏళ్లలోపు వయస్సు ఉండి చనిపోయిన వారి కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున పరిహారం ఇచ్చి ఆదుకోవాలన్నారు. గ్రామంలోని ప్రజలందరికీ వైద్య పరీక్షలు నిర్వహించాలని, మరణాల పరంపర నిలిచే వరకూ గ్రామంలో వెల్‌నెస్ సెంటర్‌లో రేయింబవళ్లు వైద్య సేవలు అందుబాటులో ఉంచాలని కోరారు. మృతుల వైద్యానికి సంబంధించిన ధ్రువపత్రాలు పూర్తిస్థాయిలో అందుబాటులో లేనందున ఇకపై ఎవరైనా అనారోగ్యానికి గురైతే ప్రభుత్వ ఆసుపత్రిలోనే మెరుగైన చికిత్స అందించాలని, తద్వారా గతంలో సంభవించిన మరణాలకు కారణాలు విశ్లేషించటం సులభం అవుతుందని చెప్పారు. గ్రామాన్ని సందర్శించిన వారిలో జిల్లా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎన్.భావన్నారాయణ, కె.నళినీకాంత్, నాయకులు బి.ముత్యాలరావు, మస్తాన్‌వలి, ఖాసింవలి, షేక్.భాషా, ఆది నికల్సన్, ఖాసింషహీద్, దీనరాజు, సాంబశివరావు, కోటేశ్వరరావు, తదితరులున్నారు.

పారిశుధ్యంపై తీవ్ర నిర్లక్ష్యం

గ్రామంలో మరణాలు సంభవిస్తున్నా పారిశుధ్యం విషయంలో నిర్లక్ష్యం కనిపిస్తోంది. ముఖ్యంగా ఎస్సీ కాలనీలో కాల్వలు శుభ్రం చేయని కారణంగా ఎక్కడి నీరు అక్కడే నిలిచింది. కొన్నిచోట్ల గడ్డి పెరిగింది. నీరు పారకపోవటంతో పెద్ద ఎత్తున దోమలు పెరిగి, అనారోగ్యానికి కారణం అవుతున్నాయి. గ్రామంలోని ఇతర ప్రాంతాల్లో పారిశుధ్య పనులు చేస్తున్నా తమ కాలనీలో మాత్రం చేయడం లేదని స్థానికులు చెబుతున్నారు. చాలా వరకూ కాల్వలు మట్టితో నీరు పారటానికి ఆటంకంగా ఉన్నాయి. గ్రామానికి పరిసరాల్లో ఉన్న మైనింగ్, క్రషర్ల వల్ల దుమ్ము, ధూళి చెలరేగి అనారోగ్య సమస్యలకు గురవుతున్నారు. ప్రతిరోజూ వందలాది ట్రాక్టర్లు, డస్ట్ రవాణా చేసే వాహనాలు గ్రామంలో నుండి రాకపోకలు సాగిస్తున్నాయి. దుమ్ము లేవకుండా ఆయా వాహనాలకు తగిన చర్యలు కూడా తీసుకోవట్లేదు. పరిసర ప్రాంతాలతోపాటు, పేరేచర్ల ప్రాంతాల్లోని క్రషర్ల నుండి గుంటూరు వెళ్లే వాహనాలు కూడా ఇదే దారిలో ప్రయాణిస్తున్నాయి దీంతో ఆ వాహనాల నుండి వస్తున్న దుమ్ము, ధూళి ప్రజల ఊపిరితిత్తుల్లోకి వెళుతుంది. చనిపోయిన వారిలో కూడా కొందరు ఊపిరితిత్తుల సమస్యలతో బాధపడుతున్నారు. పారిశుధ్యంపై డిప్యూటీ ఎంపిడిఒను వివరణ కోరగా ప్రతిరోజూ ఫాగింగ్ చేయిస్తున్నామని, బ్లీచింగ్ చల్లిస్తున్నామని చెప్పారు. మంగళవారం నుండి ఇతర ప్రాంతాల నుండి కార్మికుల్ని రప్పించి ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపడతామన్నారు.

కాల్వల్లో పెరిగిన గడ్డి

ధ్వని కాలుష్యంపై ప్రత్యేక చట్టం తేవాలి

ప్రజాశక్తి-గుంటూరు

ధ్వని కాలుష్యాన్ని నివారించడానికి ఇటీవల తమిళనాడులో తీసుకొచ్చిన ప్రత్యేక చట్టం మాదిరిగా ఆంధ్రప్రదేశ్‌లోనూ చట్టం రూపొందించి అమలు చేయాలని జనచైతన్య వేదిక నిర్వహించిన చర్చాగోష్ఠిలో వక్తలు అన్నారు. మతాలకు అతీతంగా అన్ని ప్రార్థనా మందిరాలలో మైకులు, 55 డిసిబుల్స్ మించకుండా వినియోగించాలని, డిజె సౌండ్స్‌ను కూడా అతి తక్కువ స్థాయిలో వినియోగించాలని, శబ్దకాలుష్యాన్ని నివారించటానికి పచ్చదనాన్ని పెంపొందించాలని, వ్యక్తిగత వాహనాలను తగ్గిస్తూ పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్‌ను పెంచాలని తెలిపారు. సోమవారం రామన్నపేటలోని జనచైతన్య వేదిక హాలులో ధ్వని కాలుష్యం నివారణపై జరిగిన చర్చాగోష్ఠిలో ప్రముఖ ఇ.యన్.టి. స్పెషలిస్ట్, సిద్ధార్థ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ పూర్వ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.ఎస్.ఎన్. మూర్తి, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గార్లపాటి నందకిషోర్ ప్రసంగించారు. డాక్టర్ మూర్తి మాట్లాడుతూ 2000 సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం ధ్వని కాలుష్యంపై తెచ్చిన చట్టంలో తగిన మార్పులు చేసి అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు కఠినంగా అమలు చేయాలని కోరారు. మహారాష్ట్రలో నగర కమిషనర్ చొరవ తీసుకుని ధూలే పట్టణంలో డీజెల వినియోగాన్ని సంపూర్ణంగా నిషేధించి అమలు చేశారని, రాజకీయ పార్టీలు, అధికార యంత్రాంగం దఢమైన సంకల్పంతో కృషిచేసి దేశమంతా దీనిని ఆదర్శంగా తీసుకుని ధ్వని కాలుష్య నివారణకు నడుం బిగించాలన్నారు. అమెరికాలో హారన్ కొట్టడాన్ని అవమానంగా భావిస్తారని, మనదేశంలో నిషిద్ధ ప్రదేశాలో సహితం హారన్ ఉపయోగించడం ఆనవాయితీగా మారిందన్నారు. దీపావళి, వినాయక చవితి వేడుకల అనంతరం వినికిడి సమస్యలతో వందలాది రోగులు, తమ వద్దకు వస్తున్నారని వివరించారు. విజయవాడ నగరంలోని ట్రాఫిక్ సిబ్బందిలో 30 శాతంపైగా వినికిడి సమస్యను ఎదుర్కొంటున్నారని తెలిపారు. డాక్టర్ నందకిషోర్ మాట్లాడుతూ ధ్వని తీవ్రతతో బిపి, ఒత్తిడి, ఆందోళన, నిద్రలేమి లాంటి అనారోగ్య సమస్యలు ఎదురవుతున్నాయని తెలిపారు. ధ్వని తీవ్రత మరీ ఎక్కువైతే కర్ణభేరి పగిలిపోయి శాశ్వతంగా వినికిడి లోపం ఏర్పడుతుందన్నారు. కార్యక్రమంలో జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి, ఎస్‌హెచ్‌ఓ వ్యవస్థాపకులు డాక్టర్ సేవాకుమార్, రాజ్యాంగ చర్చా వేదిక కార్యదర్శి అవధానుల హరి, హిందూ కళాశాల అధ్యాపకులు డాక్టర్ దుర్గాప్రసాద్, ఏపి గేజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ పూర్వ అధ్యక్షులు ఏవి పటేల్, సామాజిక విశ్లేషకులు టి. ధనుంజయ రెడ్డి, విశ్రాంత తెలుగు అధ్యాపకులు సూరం నారాయణరెడ్డి, మానవత కోశాధికారి టి.వి సాయిరాం, చావా శివాజీ, రేట్ పేయర్స్ అసోసియేషన్ నేత వి. సదాశివరావు బీసీ మహాజనసభ కార్యదర్శి ఉగ్గం సాంబశివరావు పాల్గొన్నారు.

న్యూ కేటగిరి విజేత మద్దిరాల ఎడ్ల జత

ప్రజాశక్తి - ప్రత్తిపాడు: నియోజకవర్గ కేంద్రమైన ప్రత్తిపాడులో నిర్వహిస్తున్న ఎడ్ల బల ప్రదర్శనలో భాగంగా న్యూ కేటగిరి విభాగంలో సోమవారం జరిగిన పోటీల్లో ప్రకాశం జిల్లా మద్దిరాల మండలం ముప్పలకు చెందిన పుచ్చకాయల శేషాద్రి చౌదరి చెందిన ఎడ్ల జత 4350 అడుగుల దూరం లాగి విజేతగా నిలిచాయి. బాపట్ల జిల్లా చుండూరు మండలం వేటపాలెం గ్రామానికి చెందిన అత్తోట శిరీష చౌదరి - శివకష్ణ చౌదరి చెందిన ఎడ్ల జత 3301.9 అడుగులతో రెండవ స్థానం, ప్రత్తిపాడుకు చెందిన పమిడి అంజయ్య చౌదరి చెందిన ఎడ్ల జత 3651.4 అడుగుల దూరం లాగి మూడవ స్థానంలో, గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం పెద్దపరిమికి చెందిన మోదుగుల రామిరెడ్డికి చెందిన ఎడ్ల జత 3357.10 అడుగుల దూరం లాగి ఐదవ స్థానం దక్కించుకున్నాయి. నంద్యాల జిల్లా నంద్యాల మండలం బిళ్ళల పురం గ్రామానికి చెందిన భూమా నివిగ్న రెడ్డి అవిగ్న రెడ్డి, చెందిన ఎడ్ల జత 3134 అడుగుల దూరం లాగి ఆరవ స్థానంలో కైవసం చేసుకుంది. బాపట్ల జిల్లా రేపల్లెకు చెందిన సుఖవాసి సతీష్ బాబుకి చెందిన ఎడ్ల జత 3068 అడుగుల దూరం లాగి ఏడవ స్థానంలో నిలించింది. పల్నాడు జిల్లా దుర్గికి చెందిన కెకె.నాయుడు, కె.వి.నాయుడుకి చెందిన ఎడ్ల జత 3061.9 అడుగుల దూరం లాగి 8వ స్థానాన్ని కైవసం చేసుకుంది. ఈ పోటీలో మొత్తం 15 ఎడ్ల జతలు పాల్గొన్నాయి.

4 లైన్లు.. 16 ఏళ్లు..!

(మొదటి పేజీ తరువాయి)

గెలుపొందారు. ఆయన హయాంలో కఠెవరం నుంచి ఆటోనగర్ వరకూ ఎడమవైపు రోడ్డును పూర్తి చేశారు. విఎస్సార్ కళాశాల నుంచి ఆటోనగర్ వరకూ డివైడర్లను నిర్మించి, కుడి వైపున రోడ్డు నిర్మించలేకపోయారు. రిటెయినింగ్ వాల్స్ పనులు రెండు మూడు సార్లు ప్రారంభించి, నిలిపివేశారు. దీంతో సోమసుందరపాలెం వద్ద, కఠెవరం-విఎస్సార్ కళాశాల మధ్య రోడ్డు పూర్తిగా దెబ్బతింది. ద్విచక్రవాహనాలు సైతం కదల్లేని పరిస్థితి నెలకొంది. కూటమి ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రావటం, నాదెండ్ల మనోహర్‌ను మంత్రి పదవి వరించటంతో అవసరమైన చోట్ల ప్యాచ్‌వర్క్ మాత్రమే చేశారు. వర్షాలకు అది కూడా లేచిపోయి గుంతలమయంగా మారింది. ఫలితంగా ద్విచక్రవాహన చోదకులు నిత్యం ప్రమాదాల బారినపడుతున్నారు. ఆటోలు, కార్ల పరిస్థితి చెప్పనవసరం లేదు. కూటమి ప్రభుత్వం రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత నిచ్చిన నేపథ్యంలో తొలి ఏడాది లోనే ఈ రోడ్డు నిర్మాణం పూర్తవుతుందని ఆశించారు. ఏడాది గడిచినా ప్రధానమైన నాలుగు లైన్ల రోడ్డు పూర్తికాకపోవటంపై సర్వత్రా విమర్శలు వినవస్తున్నాయి.

ఆటోనగర్ నుంచి విఎస్సార్ వరకూ అసంపూర్తిగా రిటెయినింగ్ వాల్స్

ప్రమాదకరంగా డివైడర్లు...

నాలుగు లైన్ల రోడ్డు విస్తరణలో భాగంగా బస్టాండ్ నుంచి ఆటోనగర్ వరకూ నిర్మించిన డివైడర్లు ప్రమాదకరంగా ఉన్నాయి. ప్రయాణికులకు కనిపించేలా వాటికి కనీసం రంగులు కూడా వేయలేదు. డివైడర్లు ప్రారంభయ్యే దగ్గర, ముగిసే దగ్గర అవి కనిపించేలా రేడియం స్టిక్కర్లయినా ఏర్పాటు చేయలేదు. దీంతో డివైడర్లు రాత్రి వేళల్లో కనిపించక లారీలు వాటి మీదకు ఎక్కేయటం, కార్లు ఢీకొని ప్రమాదాల బారిన పడుతున్న సందర్భాలు అనేకం ఉన్నాయి. గతంలో ఇదే విషయాన్ని ట్రాఫిక్ అడ్వయిజరీ కమిటీ సమావేశంలో చర్చకు వచ్చినా చర్యల్లేవు.

ఊహ తెలిసి నాటి నుండి ఇంతే

జొన్నలగడ్డ అనుపమ్, వాహన చోదకుడు

నాకు ఊహ తెలిసిన నాటి నుంచి ఈ రోడ్డు నిర్మాణం కొనసాగుతూనే ఉంది. గుర్తుకొచ్చినపుడు పనులు మొదలు పెడతారు. ఆపేస్తారు. తెనాలి నుంచి ఆటోనగర్ వరకు నిర్మించిన రోడ్డు కూడా పాడవుతోంది. ఆటోనగర్ నుంచి విఎస్సార్ కళాశాల వరకు పెద్దపెద్ద గోతులు.. వర్షాలప్పుడు మరీ దారుణంగా ఉంది.

నాలుగు నెలలు పట్టొచ్చు

రాజేంద్ర, డిఇ, ఆర్అండ్‌బి, తెనాలి.

నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణం పెండింగ్ పనులకు సంబంధించి సమగ్ర నివేదిక తయారు చేస్తున్నాం. మరో రెండు రోడ్ల నిర్మాణానికి కూడా డిపిఆర్ సిద్ధం చేస్తున్నాం. అవి ప్రభుత్వానికి పంపి, అనుమతి వచ్చిన తరువాత టెండర్లు పిలిచి పనులు కేటాయిస్తాం. ఈ ప్రక్రియ పూర్తయ్యేనాటికి మరో నాలుగు నెలలు పట్టొచ్చు.

పింఛన్లు పంపిణీ చేస్తున్న మంత్రి నాదెండ్ల

పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి - తెనాలి

రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్లను మంత్రి పంపిణీ చేశారు. రూరల్ గ్రామసంఘం జాగర్లమూడి, సుల్తానాబాద్ ప్రాంతాలలో పింఛన్లు అందజేశారు. నూతనంగా వితంతు పెన్షన్లు నమోదు చేసుకున్న వారికి త్వరలో అందజేస్తామన్నారు. 65 సంవత్సరాలు నిండిన వృద్ధులు, వికలాంగులకు ప్రతినెల ఐదు రోజుల ముందు గానే రేషన్ పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. పార్టీ నాయ కులు అభిమానులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తెనాలిరూరల్

దేశ చరిత్రలో ఎక్కడా లేనివిధంగా కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. తెనాలి పట్టణంలో, గ్రామ పరిధిలో పలుచోట్ల సోమవారం పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - కొల్లిపర

మండల కేంద్రమైన కొలిపర్లలో ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 63 61 380 మంది లబ్ధిదారులకు పెన్షన్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. మండల పార్టీ అధ్యక్షులు భీమవరపు చిన్న కోటిరెడ్డి వంగసాంబిరెడ్డి షేక్‌రఫీ కంచర్ల అమృత రాజు, విస్సారపు శ్రీనివాసరావు లంక కోటి రెడ్డి బంతు చంద్రిక పాల్గొన్నారు.

చేనేత ఉపవృత్తుల వారికీ ఉచిత విద్యుత్తు ఇవ్వాలి

ఏపీ చేనేత కార్మిక సంఘం

సభలో మాట్లాడుతున్న బాలకృష్ణ

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం ఆత్మకూరు గ్రామంలోని నిమ్మగడ్డ రామ్మోహన రావు విజ్ఞాన కేంద్రంలో బిట్రా రాంబాబు అధ్యక్షతన జరిగిన సభలో రాష్ట్ర చేనేత కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి బాలకష్ణ మాట్లాడుతూ వ్యవసాయం తరువాత రెండవ ప్రాధాన్యత కలిగిన రంగం చేనేత రంగం. మానవ సమాజానికి నాగరికత నేర్పిన చేనేత కార్మికులు నేడు పాలకులు అవలంభిస్తున్న కార్పొరేట్ విధానాల వలని చేనేత పరిశ్రమ సంక్షోభంలో పడి ఆకలి చావులు ఆత్మహత్యలకు బలవుతున్నారు. నమ్ముకున్న వత్తిని వదులుకోలేక మరో వత్తిలోకి వెళ్ళలేక జీవశ్చవంలో బ్రతుకుతున్నారు. ధర్మవరం పట్టు చీరె దగ్గరనుండి మంగళగిరి వెంకటగిరి చీరలకు ప్రత్యేకమైన గుర్తింపు ఉందన్నారు. అగ్గి పెట్టెలో పట్టే పట్టు చీరెను తయారు చేసి ప్రపంచఖ్యాతిని పొందిన నేతన్న నేడు ఆత్మగౌరవం కోల్పోయి ఆత్మహత్యలకు పాల్పడు తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర పాలకులు ఫవర్ లూమ్ యజమానులకు కోట్ల రూపాయలు రాయితీలు ఇస్తూ చేనేతను పట్టించుకోవడం లేదని తెలిపారు. చేనేతకు కేటాయించిన 11 రకాల రిజర్వేషన్ చట్టం అమలుకు ఎన్‌ఫోర్సుమెంటు కార్యాలయాలు ఏర్పాటు చేసి చేనేతను ఆదుకోవాలనీ, దేశవ్యాప్తంగా చేనేతకు సమ్మగ మైన విధానాన్ని ప్రకటించాలని కోరారు. రాష్ట్రంలో సహకార వ్యవస్థకు ఇవ్వవలసిన బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు. రాజీవ్ విద్యామిషన్ నిర్ణయించిన ప్రకారం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న బాల బాలికలకు చేనేత వస్రాలు సహకార సంఘాలతో తయారు చేయించి సంవత్సరం పొడవున చేనేత కార్మికులకు పని కల్పించాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు యు.దుర్గారావు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గడ్డం అజయ్ కుమార్ పాల్గొన్నారు అనంతరం 9 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్ష కార్యదర్శులుగా తాటిపాముల ఆదిశేషు చిట్టేల సీతా రామాంజనేయులు, ఉపాధ్యక్షులుగా బిట్రా మోహనరావు వెంగల రామారావు జాన సుబ్బారావు సహాయ కార్యదర్శిగా బిట్రా రాంబాబు నూకల రాఘవులు ఆనందం బాబ్జి ఎన్నుకున్నారు.

స్మార్టు రేషన్ కార్డులు పంపిణీ చేసిన అధికారులు

స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

ప్రజాశక్తి - ఫిరంగిపురం

ఫిరంగిపురం మండలంలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ మండలంలో పౌరసరఫరా శాఖ ఆధ్వర్యంలో సోమవారం స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. తహశీల్దార్ జే.ప్రసాద్‌రావు రెవెన్యూ సిబ్బందితో సమావేశం నిర్వహించి ప్రతి గ్రామంలో కార్డుదారులకు నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఇంటింటికి తిరిగి అందజేయాలని ఆయన సూచించారు. కూటమి నాయకులు వేల్పుల అంకారావు వేల్పుల గిరిరాజు గంగయ్య కంచర్ల బుజ్జి వీఆర్వో శ్రీనివాసరావు పంచాయతీ కార్యదర్శి కోటిరెడ్డి డీలర్ ప్రశాంతి మార్త ప్రసాద్ లబ్ధిదారులకు ఓటమి నాయకుల చేతుల మీదుగా కార్డులు అందజేశారు.

రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి సమావేశం

ప్రజాశక్తి - తెనాలి

స్థానిక రైల్వే స్టేషన్ రోడ్డులోని ప్రైవేటు హోటల్లో రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంట పురం గవర్నర్ డాక్టర్ సోమవరపు వెంకట రాం ప్రసాద్ అఫీషియల్ విజిట్ సందర్భంగా సమావేశం జరిగింది. సమావేశంలో రోటరీ చేపట్టాల్సిన కార్యక్రమాలపై సమీక్ష చేశారు. అనంతరం క్లబ్ అధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వర రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నూతనంగా 12మంది కొత్త సభ్యులు చేరారు. వారితో అసిస్టెంట్ గవర్నర్ ఈదర వెంకట పూర్ణచంద్ ప్రమాణం చేయించారు. క్ష్మపవర్ లిఫ్టింగ్ గోల్డ్ మెడలిస్ట్ షేక్ సబీనాను సత్కరించి నూతన వస్త్రాలు బహూకరించారు. క్లబ్ కార్యదర్శి గుమ్మడి వెంకట నారాయణ కోశాధికారి వెంపటి హరిప్రసాద్ డిస్టిక్ క్యాబినెట్ గుత్తావెంకటరత్నం, కన్నెగంటి మురళీకష్ణ,చేతన్ రాజ్ కొఠారి, డాక్టర్ ధూళిపాళ్ల రవీంద్రనాథ్, చార్టర్ మెంబర్స్ కుదరవల్లి రామ్మోహన్ రావు, యశ్వంత్, మెంబర్షిప్ చైర్ మల్లాది అర్జున, బత్తుల వెంకటేశ్వరరావు, బోర్డు సభ్యులు, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

స్వర్ణ గణపతి లడ్డు మహావేలం

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి పట్టణంలోని షరాఫ్ బజారులో వేంచేసి ఉన్న స్వర్ణ గణపతి స్వామివారి ఐదు రోజుల పూజా మహోత్సవాలు భక్తిపరవశంగా సాగి ఘనంగా ముగిశాయి. రోజు వందలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. సోమవారం జరిగిన లడ్డు వేలం పలువురు వ్యాపారవేత్తలు, భక్తులు పోటీ పడి ధరలు చెప్పడంతో వాతావరణం సందడిగా మారింది. చివరికి శ్రీ లక్ష్మీదేవి హాల్ మార్కింగ్ యాజమాన్యం రూ.1,80,516 కు లడ్డును కైవసం చేసుకుంది. ప్రముఖులు బల్ల వెంకట రమణ, బట్టు నారాయణరావు, ఉడతా ప్రసాద్, చింతిక్రింది శ్రీనివాస ఉమా మహేశ్వ రావు పాల్గొన్నారు.

నోటీసు
మహారాజశ్రీ గుంటూరు 5వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ.నెం.224/2025, ఐ.ఎ.నెం.225/2025 & ఐ.ఎ.నెం.226/2025 ఇన్ ఐ.ఎ.నెం.415/2024 ఇన్ ఒ.యస్.నెం.7/2023

బిట్వీన్:
పాబోలు లక్ష్మీ కోటేశ్వరి వగైరా... పిటీషనర్లు/వాదులు
మరియు
భవిరిశెట్టి శ్రీనివాస రావు (డైడ్) వగైరాలు ...రెస్పాండెంట్లు/ప్రతివాదులు

టు,
4వ రెస్పాండెంటు/ ప్రతివాది:
భవిరిశెట్టి వెంకట కార్తీక్, తండ్రి.లేటు శ్రీనివాసరావు
5వ రెస్పాండెంటు/ప్రతివాది:
భవిరిశెట్టి సందీప్, తండ్రి.లేటు శ్రీనివాసరావు,
ఇరువురు నివాసం డోర్ నెం.13-1-77, గుంటూరు వారి తోట 1వలైను, గుంటూరు (సిటీ & జిల్లా)

పై నెంబరు ఐ.ఎ.లోని ఐ.ఎ.లలో 4 & 5వ రెస్పాండెంట్లు / ప్రతివాదులు అయిన మీకు పై కోర్టు వారి నుండి ఎన్ని సార్లు నోటీసులు పంపించినను మీకు ముట్టనందున మీకు నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది.04-09-2025 కి వాయిదా వేసినారు.కావున వాయిదా రోజు ఉ.గం.10-30ని.లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయంగా కాని లేదా మీ తరపు న్యాయవాది ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)
వాయిదా తేది:04-09-2025

యార్లగడ్డ రవి,
పిటీషనర్లు/వాదులు తరపు అడ్వకేట్,
రాజేంద్రనగర్ 3వలైను, గుంటూరు.

నోటీసు
మహారాజశ్రీ గుంటూరు 5వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ.నెం.221/2025 ,ఐ.ఎ.నెం.222/2025 & ఐ.ఎ.నెం.223/2025 ఇన్ ఒ.యస్.నెం.7/2023

బిట్వీన్:
పాబోలు లక్ష్మీ కోటేశ్వరి వగైరా... పిటీషనర్లు/వాదులు
మరియు
భవిరిశెట్టి శ్రీనివాస రావు (డైడ్) వగైరాలు ...రెస్పాండెంట్లు/ప్రతివాదులు

టు,
4వ రెస్పాండెంటు/ ప్రతివాది: భవిరిశెట్టి వెంకట కార్తీక్, తండ్రి.లేటు శ్రీనివాస రావు
5వ రెస్పాండెంటు/ప్రతివాది: భవిరిశెట్టి సందీప్, తండ్రి.లేటు శ్రీనివాస రావు,
ఇరువురు నివాసం డోర్ నెం.13-1-77, గుంటూరు వారి తోట 1వలైను, గుంటూరు (సిటీ & జిల్లా)

పై నెంబరు దావాలోని ఐ.ఎ.లలో 4&5 వ రెస్పాండెంట్లు / ప్రతివాదులు అయిన మీకు పై కోర్టు వారి నుండి ఎన్ని సార్లు నోటీసులు పంపించినను మీకు ముట్టనందున మీకు నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది.04-09-2025కి వాయిదా వేసినారు.కావున వాయిదా రోజు ఉ.గం.10-30ని.లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయంగా కాని లేదా మీ తరపు న్యాయవాది ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)
వాయిదా తేది:04-09-2025

యార్లగడ్డ రవి,
పిటీషనర్లు/వాదులు తరపు అడ్వకేట్,
రాజేంద్రనగర్ 3వలైను, గుంటూరు.

ప్రకటన

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు, వారి తరుపున చిలకలూరిపేట బ్రాంచ్ మేనేజర్ వారి నుండి పొందిన సమాచారం మేరకు తెలియజేయునది ఏమనగా,

చిలకలూరిపేట పట్టణం నివాసి అయిన నదం రమేష్ గారి భార్య మాధవి మరియు నందం రమేష్ గారి కుమారుడు హేమ సుందర వెంకట సాయి ఈ దిగువ షెడ్యూలు ఆస్థిని తనఖాగా ఉంచి ఋణము కావలెనని కోరి ఉన్నారు. సదరు ఆస్థి నందం రమేష్ గారు 22.03.2022 వారి పేరిట దఖలు దస్తావేజు నెంబరు 2430/2022 ద్వార చెంద చేసి ఉన్నారు అని, సదరు నందం రమేష్ గారు సదరు ఆస్థిని 19.08.2008 తారీఖున మద్దుకూరి విమల గారి వద్ద దస్తావేజు నెంబరు 4023/2008 ద్వార కొనుగోలు చేసి ఉన్నారు. అని సదరు 4023/2008 దస్తావేజు పోయింది అని, సదరు విషయము గురించి పోలీసు వారు విచారించి 17.03.2020 తారీఖున Not Traced సర్టిఫికేట్ కూడా ఇచ్చి ఉన్నారు అని తెలియజేసినారు, కావున షెడ్యూలు దాఖల ఆస్థి పైన ఎవరికీ అయినను, ఎటువంటి అభ్యంతరములతు ఉన్న యెడల పై బ్యాంకు వారికీ ఈ ప్రకటన తేది నుంచి 10 రోజులలోపు లిఖిత పూర్వకంగా సదరు బ్యాంకు వారికీ తెలియజేయగలరు. అట్లు లేని యెడల సదరు బ్యాంకువారు షెడ్యూలు దాఖలా ఆస్థిపైన ఎవరికీ ఎటువంటి అభ్యంతరములు లేవని భావించి లోన్ ను మంజూరు చేయగలరని తెలియజేయడమైనది. తదుపరి వచ్చిన అభ్యంతరములు స్వీకరించబడవు అని మరియు సదరు బ్యాంకు వారి తకఖాకు బద్దుడు చేయ.ఆలని తెలియజేయడమైనది.

షెడ్యూలు

నరసరావుపేట రి.డి చిలకలూరిపేట సబ్.డి యిలాకా, పురుషోత్తపట్నం గ్రామ డి. నెం. 146/సీ చిలకలూరిపేట మునిసిపల్ ఏరియా 24 బ్లాక్, పాత డోరు నెం : 24-71, కొత్త డోరు నెంబరు:24 - 115/1, అసెస్మెంట్ నెంబరు: 10200186616 గల ఇల్లు స్థలమునకు హద్దులు :
తూర్పు : గ్రంధి రామనాధం ఇంటి వెంబడి ఈ ఇంటి ప్రహరి గోడ హద్దు. అ28లు
దక్షిణ : కోడె గౌతమ్ కుమార్ గారి ఇల్లు స్థలం హద్దు. అ34లు
పడమర : కోడె అంజమ్మ తాలూకు స్థలం హద్దు. అ. 28లు
ఉత్తరం : : పంచాయితీ బజారు హద్దు. అ 34లు

ఈ హద్దుల మధ్య చ.గ. 106.33లకు సరియగు చ.మీ 89.31 విస్తీర్ణము గల స్థలమును సదరు స్థలములో నిర్మాణము చేయబడిన ఇల్లు.

ఇట్లు
పోలూరు పాండురంగారావు
పోలూరు పురుషోత్తమరావు
న్యాయవాదులు
స్థలం:చిలకలూరిపేట
తేది:29-08-2025.
సెల్ నెం: 9866042356

మహారాజశ్రీ నరసరావుపేట ఎడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
క్రెడిటార్ ఐ.పి.నెం. 19/2025

బిట్వీన్
ముంటి నాగ్‌ముల్ సింగ్ ..... పిటీషనర్
వర్సెస్
1. షేక్ హుస్సేన్ బాషా, తండ్రి సైదులు, డోర్ నెం.12-15-5/21, బాపనయ్యనగర్, నరసరావుపేట
2. షేక్ సుబాని, తండ్రి (లేటు) మౌలాలి, డోర్ నెం.13-4-65/56, వెంగళరెడ్డి కాలనీ, నరసరావుపేట ..... రెస్పాండెంట్స్

జనరల్ నోటీసు

ఇందుమూలముగా యావన్మందికీ తెలియజేయనది ఏమనగా పైనెంబరులో ఇందలి పిటీషనర్ క్రెడిటార్ ఐ.పి.ని దాఖలు చేసి ఇందలి 1వప్రతివాది తన స్థిరాస్థిని తన బాకీలు తీర్చకుండా ఇందలి 2వ ప్రతివాదికి విక్రయించినందున సదరు విక్రయమును రద్దుపరచుట ద్వారా ఇందలి 1వ ప్రతివాదిని ఇన్సాల్వెంట్గా తీర్మానం చేయుట ద్వారా ఇందలి పిటీషనర్ తన బాకీని వసూలు చేసుకొను నిమిత్తం పై ఐ.పిని దాఖలు చేయడమైనది. ఇందు గురించి ఎవరికైనను అభ్యంతరములు ఉన్న యెడల పై శ్రీ కోర్టువారి ఎదుట ది.12-09-2025న ఉ॥ 10.30 గం.లకు అభ్యంతరము ఉన్నవారు గాని, వారి వకీలు ద్వారాగాని పై కోర్టు వారి ఎదుట హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలయును. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఈ యొక్క ప్రకటన/నోటీసు ద్వారా తెలియజేయు నిమిత్తం ఇందుమూలముగా తెలియ జేయడమైనది.
వాయిదా : ది. 12-09-2025
శ్రీకోర్టువారి ఉత్తర్వుల మేరకు ఈ ప్రకటన వేయడమైనది.

జి.వి.యస్.ప్రసాద్,
యన్.వి.నాగరాజు,
న్యాయవాదులు
అరండల్ పేట, నరసరావుపేట.

జనరల్ నోటీసు
మహారాజశ్రీ గుంటూరు ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టులో
G.W.O.P. No. 1090 / 2025

బిట్వీన్:
చీమకుర్తి నాగ లీలావతి,భర్త.లేటు చీమకుర్తి నాగ మల్లేశ్వర రావు, నివాసం డోర్ నెం.20-3-32,ఉప్పలమంచు వారి వీధి, చౌత్రా డౌన్, చౌత్రా, గుంటూరు (సిటీ & జిల్లా). ....పిటీషనరు
మరియు
1)చీమకుర్తి సత్యవతి, భర్త.లేటు చీమకుర్తి వెంకట లక్ష్మీ రామ మల్లిఖార్జున రావు, నివాసం:డోర్ నెం.20-3-32,ఉప్పలమంచు వారి వీధి,చౌత్రాడౌన్,చౌత్రా, గుంటూరు (సిటీ & జిల్లా),
2) కొత్తమాసు లక్ష్మీ అనసూర్య, భర్త.రవికుమార్, నివాసం: డోర్ నెం.6-179/1, గొల్లవారి బజారు, వార్డు నెం.17, మాచర్ల టౌన్, పల్నాడు జిల్లా.,
3)భాస్కరుని నాగ ఉమాదేవి, భర్త.వెంకట శివ రామ కృష్ణ, నివాసం డోర్ నెం.82-3-201/1,పార్కు పక్కన, సంపత్ నగర్, గుంటూరు (సిటీ & జిల్లా). ....రెస్పాండెంట్లు

పై నెంబరు ఒ.పి.లోని పిటీషనరు తన మైనరు కుమార్తె అయిన చీమకుర్తి నిఖిత కు గార్డియన్‌గా మరియు మైనరు యొక్క విద్యా బుద్ధులు, బాగోగులు, పోషణ వగైరాలు కొరకు మైనరు తాలూకు వాటా ఆస్తిని అమ్ముటకు పర్మిషన్ కొరుచూ దాఖలు చేసిన పిటిషనులో ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరములు వగైరాలు ఉంటే తెలుపుకొనవలసినదిగా శ్రీ కోర్టు వారు జనరల్ నోటీసు నిమిత్తం **ది.26-09-2025**కి వాయిదావేసినారు. కావున వాయిదా రోజు **ఉ.గం.10-30ని.**లకు ఆక్షేపణలు ఉన్నవారు పై కోర్టు వారి యెదుట హాజరై తెలుపుకొనగలరు.

షెడ్యూలు

గుంటూరు డి., & సబ్ డి., గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలోని, గుంటూరు సిటీ, చౌత్ర, ఉప్పలమంచు వారి వీధి, మున్సిపల్ పాత వార్డు నెం. 12, బ్లాక్ నెం. 3, టి.ఎస్. నెం.325, 327లో గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, గుంటూరు సిటీ టౌన్ ప్లానర్ వారి ఎండార్స్‌మెంట్ టి.ఎస్.ఎ. నం.95715/2025-26/G2, ఎఫ్.ఎల్.ఆర్. నెం.743/ 2025, తేది.10.06.2025, ప్రకారం గుంటూరు సిటీ వార్డు నెం.12, బ్లాక్ నెం. 3, టి.ఎస్.నెం.325, 326 & 327లో డోర్.నెం.21-14-13 మరియు 21-14-17 లోని చ.గ.145 లు ఖాళీ నివేశన స్థలమునకు **హద్దులు,తూర్పు:**మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు, అ.26లు,**దక్షిణం:**కొనగళ్ల లక్ష్మీ నరసమ్మ గారి ఆస్తి,అ.47.3లు, **పడమర:**మున్సిపల్ గల్లీ, అ.27.3లు, **ఉత్తరం:** చీమకుర్తి నాగ లీలావతి గారి ఆస్తి,అ.52లు.యీ హద్దులు మధ్య చ.గ.145లు లేక చ.మీ.121-23ర్లు ఖాళీ స్థలం అందుకు సంబంధించిన యీజ్ మెంట్,జాయింటు నడవ, కరెంట్ సర్వీస్ కనెక్షన్ వగైరా యావద్వీశిష్టములతో సహా.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)
వాయిదా తేది.26-09-2025

చాగంటి నరసింహా రెడ్డి, పసుపులేటి శ్రీనివాస రావు,
పిటీషనరు తరపు అడ్వకేట్స్, 5వలైను కన్నావారితోట, గుంటూరు.

IN THE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (SENIOR DIVISION): TENALI. E.P.No.34/2025 IN O.S.No.15/2025.

BETWEEN :
Konduru Suresh ....Decree Holder
Vs.
Dr.Chunduru Ramana Murthy .... Judgment Debtor

To
Dr.Chunduru Ramana Murthy,
S/o. Mohana Rao, Hindu, Aged about 44 Years, REsident of House No. 14-28-22, Morrispeta, Tenali Town, Guntur Dt. 522 202, and also Near Door No.14-60-4, Morrispeta, Near Railway Gate, TENALI - 522 202.

పై నెంబరులోని Judgment Debtor అయిన మీకు కోర్టు ద్వారా, రిజిష్టర్డు పోష్టు ద్వారా మరియు హ్యాండోవరు ద్వారా సమన్లు పంపిననూ మీరు స్వీకరించనందున మీకు ఎగ్జిక్యూటివ్ పిటీషను నోటీసు పబ్లికేషను ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది.15-9-2025 వ తేదిన వాయిదా వేసినారు. కావున వాయిదా రోజున ఉదయం 10.30 గం.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా కాని లేదా మీ తరపున న్యాయవాది ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్ష మందు శ్రీ కోర్టువారు విచారించి తీర్మానించబడును.

A. Rami Reddy,
Narisetty Srinivasa Rao,
Advocates for Decree Holder
Door No.22-3-3, Kothapeta,
TENALI - 522 201.
Phone : 9440227079, 9490113891.

దావాసమను
మహారాజశ్రీ గౌరవనీయులైన మొదటి అదనపు సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టు : సత్తెనపల్లి.
ఓ.యస్.నెం. 218/2023

బిట్వీన్:
వనమా శ్రీనివాసరావు ....వాది
మరియు
సొలస హనుమంతరావు ... ప్రతివాది
టు :
సొలస హనుమంతరావు, తండ్రి : వెంకటేశ్వర్లు, నివాసం : హుస్సేన్ నగరం గ్రామం, పెదకూరపాడు మండలం, పల్నాడుజిల్లా.

పై నెంబరు దావాలో వాది మీపై ప్రామిసరీ నోటు బాకీ నిమిత్తం దావా దాఖలు చేయగా మీకు కోర్టు ద్వారాను, పోస్టు ద్వారాను సమన్లు పంపియున్నాను. వాది మీపై ఐ.ఎ. నెం. 456/2023న స్థిరాస్తి జప్తు నిమిత్తం పిటీషన్ దాఖలు చేయగా సదరు పిటీషన్ కూడా మీ నోటీసు నిమిత్తం ది. 9-9-2025 వాయిదా వేసివున్నారు. దావా కూడా మీ హాజరు నిమిత్తం ది. 9-9-2025న వాయిదా వేసివున్నారు. ఆ రోజున మీరు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలియజేసు కొనవలసినదిగా తెలియజేయటమైనది. లేనిచో మీపై పరోక్షంగా తీర్మానించబడునని తెలియజేయటమైనది.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది : 9-9-2025
సత్తెనపల్లి.

ఇట్లు
పి.వి.నరసింహశాస్త్రి,
అడ్వకేట్, సత్తెనపల్లి.

దళితవాడలో సైడు కాల్వలు పరిశీలిస్తున్న ఎండిఓ

సైడ్ కాల్వలను పరిశీలించిన ఎంపిడిఒ

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి - పెదకూరపాడు

మండలంలోని లింగంగుంట్ల గ్రామంలోని దళితవాడలో సైడ్‌కాల్వలను ఎంపిడిఒ సోమయాజులు సోమవారం పరిశీలించారు. ప్రజాశక్తి పత్రికలో ఆదివారం సైడ్ కాలువల నిర్మాణం ఎప్పుడో అనే వార్త ప్రచురితమైంది. కాలనీలో సైడ్ కాలువలు లేని మాట నిజమేనన్నారు. ఎమ్మెల్యే కార్యాలయానికి తెలియజేశామన్నారు. గ్రామ పంచాయతీ, మండల పరిషత్తు, ఇతర నిధుల ద్వారా దశలవారీగా సైడ్‌కాల్వల నిర్మాణం పూర్తి చేయడానికి ప్రయత్నిస్తామన్నారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధిలో చంద్రబాబు ముఖ్య భూమిక

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మాట్లాడుతున్న ఎమ్మెల్యే

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాజకీయ ప్రస్థానం అసాధారణమైందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. సోమవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 1995 నుంచి 2004 వరకు ముఖ్యమంత్రిగా చేసిన సంస్కరణలు టిడిపికి దేశవ్యాప్తంగా గుర్తింపునిచ్చాయన్నారు. "హైటెక్ సిటీ (సైబరాబాద్) నిర్మాణం ద్వారా హైదరాబాద్‌ను ఐటీ హబ్‌గా మార్చి మైక్రోసాఫ్ట్, ఒరాకిల్, గూగుల్, ఎచ్ఎస్‌బీసీ వంటి గ్లోబల్ జెయింట్స్‌ను ఆకర్షించారు. 'బై-బై బెంగళూరు, హలో హైదరాబాద్' అనే స్లోగన్ ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందిందన్నారు. 2004 నుంచి 2014 వరకు అతి దీర్ఘకాలిక విపక్ష నాయకుడిగా పార్టీని బలపరిచారన్నారు. అమరావతిని రాజధానిగా నిర్మించడం, పట్టిసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి చేశారని తెలిపారు. స్కిల్ డెవలప్ మెంట్ కేసులో 53 రోజులు జైలు శిక్ష అనుభవించి 2024 ఎన్నికలలో విజయం సాధించి ముఖ్యమంత్రి అయ్యారన్నారు. 'స్వర్ణాంధ్ర విజన్' ద్వారా ఐటీ, బయోటెక్, ఏగ్రిటెక్‌లో రాష్ట్రాన్ని ముందుంచారని తెలిపారు.

భవన నిర్మాణాల్లో నాణ్యత లోపాలపై విచారణ జరపండి

కలెక్టర్‌కు కనపర్రు గ్రామస్తుల ఫిర్యాదు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

కనపర్రు గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం స్వచ్ఛ భారత్ మిషన్ మరుగుదొడ్ల నిర్మాణ పనుల్లో నాణ్యత లోపం, అసంపూర్తి పనులను విజిలెన్స్ ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులతో తనిఖీ చేయించి, అందుకు బాధ్యులపై చర్య తీసుకోవాలని పలువురు గ్రామస్తులు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. వైసిపి హయాంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రూ 40 లక్షల నిధులతో నిర్మించిన గ్రామ సచివాలయం భవన నిర్మాణంలో నాణ్యత లేక భీటలు వారిందన్నారు. ఇంజనీరింగ్ అధికారులు సూచించిన నిర్మాణ సామాగ్రి వినియోగించలేదని ఐరన్, సిమెంట్, ఇటుకలు, కంకర, ఇసుక, ఎలక్ట్రికల్ గుడ్స్, కిటికీలు, ధర్వాజాలు, డోర్స్, టైల్స్, స్టీల్, మరుగు దొడ్డి, వాటర్, శానిటేషన్ పైపులు, పెయింట్స్, ఇతర నిర్మాణ సామాగ్రి నిబంధనలకు విరుద్ధంగా వినియోగించారన్నారు. రూ 21.80 లక్షలతో నిర్మించిన రైతు సేవా కేంద్ర భవనం అసంపూర్తిగా వదిలేయడంతో నిరుపయోగంగా మారిందన్నారు. స్వచ్ఛ్ భారత్ మిషన్ నిధులతో చేసిన మరుగు దొడ్ల పరిస్థితి ఇదే విధంగా తయారైందన్నారు. నిర్మాణ లోపాలపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

పిజిఆర్ఎస్‌లో అర్జీలకు సత్వర పరిష్కారం : కలెక్టర్

ఫిర్యాదులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ , అధికారులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో అందిన అర్జీలకు సత్వర పరిష్కారమే లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పి అరుణ్‌బాబు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. కలెక్టరు మాట్లాడుతూ అర్జీల పరిష్కారంలో ఎటువంటి జాప్యానికి తావులేకుండా పరిష్కరించాలన్నారు. అర్జీలు రీ-ఓపెన్ కాకుండా పరిష్కారచర్యలు ఉండాలన్నారు. ఫిర్యాదు దారులతో ముఖాముఖీగా మాట్లాడి సమస్యలు పరిష్కరించాలన్నారు. జాయింట్ కలెక్టర్ సూరజ్ గనోరే ధనుంజయ్,డిఆర్వో మురళి, ఆర్డీఓ కె.మధులత వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పల్నాడు జిల్లా వ్యాప్తంగా బడి, గుడి వద్ద ఉన్న మద్యం దుకాణాలు మూసి వేయాలని నియోజకవర్గంలో లోలెవల్ చప్టాల స్థానంలో నూతన బ్రిడ్జి నిర్మించాలని సిపిఐ నరసరావుపేట, రొంపిచర్ల కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. సిపిఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ మండల కేంద్రం రొంపిచర్ల చెరువుకట్ట సెంటర్‌లో ఉన్న జిల్లా పరిషత్ హైస్కూల్‌కు సమీపంలో ఉన్న మద్యం దుకాణాలు మూసి వేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు ఉప్పలపాటి రంగయ్య, అంజిరెడ్డి, నాగేశ్వరావు, రాజు పాల్గొన్నారు.

గుంటూరు జిల్లా కేంద్రానికి 47కిలోమీటర్ల దూరం ఉన్న నరసరావుపేటను పల్నాడు జిల్లాకు మార్చాలని కోరుతూ గుంటూరు జిల్లా ఫిరంగిపురం మండలం పొనుగుపాడు గ్రామానికి చెందిన పచ్చా వెంకటేశ్వర్లు స్పందనలో వినతిపత్రం అందజేశారు. తమ గ్రామం పల్నాడుకు 14 కిలోమీటర్ల దూరం ఉందన్నారు. ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఏడు వేల మందికి పైగా జనాభా ఉన్నారనీ, వ్యవసాయమే ప్రధానమన్నారు. రెవిన్యూ తదితర పనులపై గుంటూరు వెళ్లాలంటే సమయం వృధాతో పాటు ఆర్థిక భారం తప్పడంలేదన్నారు. తమ గ్రామాన్ని పల్నాడు జిల్లా పరిధిలో పాలన సాగించాలని కోరుతూ గ్రామస్తులతో సంతకాలు సేకరణ చేశానన్నారు. గ్రామస్తుల అభీష్టం మేరకు ఆ దిశగా అధికారులు కృషి చేయాలని కోరారు.

మున్సిపాల్టీలో కలపొద్దు

మా గ్రామాన్ని మున్సిపాలిటీలో విలీనం చేసి ఆర్థిక భారాలు వేయడంతో పాటు ఉపాధి అవకాశాలపై దెబ్బకొట్టవద్దని సత్తెనపల్లి మండలం భీమవరం గ్రామానికి చెందిన ప్రజలు, దళితులు కోరారు. స్పందనలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. గ్రామ టిడిపి నాయకుడు కొల్లు శివ నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ గ్రామంలో 1500 మందికి చిన్న, సన్నకారు, దళిత, మైనారిటీ వర్గాల ప్రజలు వ్యవసాయమే జీవనాధరంగా జీవిస్తున్నారన్నారు. ఇటీవల గ్రామసభ జరిపిన అధికారులు తమ అభ్యం తరాలు అడుగగా విలీనం చేయొద్దని పంచాయతీ కార్యదర్శికి లిఖిత పూర్వకంగా కోరినా ఆయన తనకు తోచిన విధంగా తీర్మాణం జరపడం దుర్మార్గమన్నారు.

మున్సిపాలిటీలో విలీనం చేస్తే ఇంటి, నీటి, ఇతర పన్నుల భారం అధిగమించలేని పరిస్థితి ఏర్పడుతుం దన్నారు. గహ నిర్మాణానికి, కుళాయి కనెక్షన్లకు అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వస్తుందన్నారు. ఖరీఫ్, రబీ అనంతరం వ్యవసాయ పనులు ఉండవని ప్రతి ఏడాది ఫిబ్రవరి నుంచి జులై వరకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలు వలస పోకుండా గ్రామంలోనే ఉపాధి పొందుతారన్నారు. కార్యక్రమంలో చల్లా బాల నాగేశ్వరరావు, వంటిపూడి శంకర్, సోమిరెడ్డి జగన్నాథం, భూపతిరావు రమేష్ పిచ్చయ్య, బాలయ్య అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

భీమవరాన్ని విలీనం చేయొద్దని కోరుతున్న ప్రజలు, దళితులు

టెండర్లు లేకుండానే బిల్లులు వసూళ్లు

నిమజ్జన ప్రదేశాలలో వసూలు రాజాలు - ప్రైవేటు వ్యక్తుల హవా

అక్రమంగా రశీదులు రాస్తున్న ప్రైవేటు వ్యక్తులు



ప్రైవేటు వ్యక్తులు భక్తులకు ఇచ్చిన రశీదు

ప్రజాశక్తి - అమరావతి

ధరణికోట గ్రామ పంచాయతీ పరిధిలో నదీ పరీవాహక ప్రాంతంలో వినాయకుడి నిమజ్జనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చే వినాయకులకు రూ.3వేలు, 4వేలు ధర నిర్ణయించిప్రైవేటు వ్యక్తులు అక్రమ వసూలు చేస్తున్నారని నిమజ్జనానికి వచ్చిన భక్తులు ఆరోపించారు. పంచాయతీ ఎలాంటి టెండర్లు పిలవకుండా ప్రైవేటు వ్యక్తులకు ఇలాంటి అవకాశం కల్పించడం ఏమిటని భక్తులు ప్రశ్నిస్తున్నారు. శానిటేషన్ ప్రభుత్వం చేయాలి ఆదాయం మాత్రం ప్రైవేటు వ్యక్తులు పొందాలా అని ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. బొమ్మను పడవలో తరలించేందుకు క్రేనుకు రూ.500, పడవ నదిలోకివెళ్లి నిమజ్జనం చేసేందుకు రూ.300 సంబంధిత యాజమాన్యానికి ఈ ప్రైవేటు వ్యక్తులే చెల్లిస్తున్నారట. బొమ్మకు 3 నుంచి 4 వేలు వసూలు చేసి రూ.1000లు మామ అనిపిస్తుంటే మిగిలిన మొత్తం ఏమవుతోందని భక్తులు నిలదీస్తున్నారు. నిమజ్జనం ప్రాంత పరిసరాలు అపరిశుభ్రంగా ఉంటే శుభ్రం చేసేందుకు పంచాయతీ నిధులు వాడుతారు. మరి ధరణికోట పంచాయతీ అభివృద్ధికి నిధులు నిల్ ప్రైవేటు వ్యక్తుల హడావుడి అధికంగా ఉందని స్థానిక ప్రజలు అంటున్నారు. సోమవారం సుమారు 50 నుంచి 70 విగ్రహాలు వచ్చాయనీ, నిమజ్జన సమయంలో ప్రమాదాల నివారణకు పాటించాల్సిన సేఫ్టీలు కానీ గజ ఈతగాళ్ళు కానీ కనుమరుగయ్యారని భక్తులు వాపోయారు. ఒక ఎస్ఐ, ఇద్దరు కానిస్టేబుళ్లు తప్ప ఆ పరిసర ప్రాంతాల్లో ఏ అధికారీ కనిపించలేదని భక్తులు తెలిపారు. 9వ రోజైనా అక్రమ వసూళ్లు జరగకుండా అధికారు లు నిఘా పెట్టి పంచాయతీ నిధులు పెంచుకునేలా చూడాలని స్థానిక ప్రజలు భక్తులు కోరుతున్నారు.

ఎస్పీ గ్రీవెన్స్‌కు 65 ఫిర్యాదులు

ప్రజాశక్తి - నరసరావుపేట

జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో 65 పిర్యాదులు అందాయి.ముప్పాళ్ల మండలం తురక పాలెంకు చెందిన దాసరి జోసఫ్ తంబి తన సోదరుడైన అంథోని రాజు పిల్లల చదువుల నిమిత్తం, వారు విదేశాలు వెళ్ళు నిమిత్తం సుమారు రూ. 30 లక్షలు తీసుకొని తనకు డబ్బులు ఇవ్వకుండా మభ్యపెడుతూ నీ దిక్కున్న చోట చెప్పుకో నేను ఇవ్వను అని బెదిరిస్తున్నాడని చదువులు పూర్తి చేసుకొని విదేశాలలో ఉద్యోగం చేస్తున్న తమ సోదరుని ఇద్దరు కుమారులకు విషయం తెలుపగా వారు 3,50,000 ఇచ్చి మిగిలిన పైకం అడుగుతుంటే వారు కూడా మా నాన్నను అడుగు మాకు సంబంధం లేదు అని అంటున్నారని తనకు న్యాయం చేయాలని ఎస్పీ ని కలిసి ఫిర్యాదు చేసారు. సాతులూరు గ్రామానికి చెందిన రాయపూడి నవ కుమార్ అను చర్చి పాస్టర్ నూతన గహ నిర్మాణం కొరకు కావలసిన మెటీరియల్ ఇనుము, సిమెంట్, ఇటుకలు, ఇసుక, కంకరను జె.శ్రీను అను అతను ప్రతిరోజు అర్ధరాత్రి సమయంలో ఈ మెటీరియల్ ను దొంగిలించుకు వెళుతున్నట్లు తెలిసి ఎస్పీ కి పిర్యాదు చేసారు.మోసం, నమ్మక ద్రోహం, వేధింపులు లాంటి 65 పిర్యాదులను స్వీకరించి తగిన న్యాయం జరుగుతుందని బాధితులకు ఎస్పీ కంచి శ్రీనివాసరావు హామీ ఇచ్చారు.

మద్యాన్ని నియంత్రించి బెల్ట్ షాపులను అరికట్టాలి

ఐద్వా పట్టణ మహాసభ డిమాండ్ - నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-సత్తెనపల్లి

పేదల కుటుంబాలను ఛిద్రం చేస్తున్న, మహిళలపై దాడులకు లైంగిక వేధింపులకు కారణభూతమైన మద్యాన్ని నియంత్రించాలని, బెల్ట్ షాపులను అరికట్టాలని ఐద్వా జిల్లా కార్యదర్శి గుంటుపల్లి రజని అన్నారు సోమవారం స్థానిక పుతుంబాక భవన్‌లో జరిగిన అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా సత్తెనపల్లి పట్టణ మహాసభకు ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా ఐద్వా జెండాను ఇంజం అరుణ ఆవిష్కరించారు. సభకు మునగాజ్యోతి అధ్యక్షత వహించారు. రజిని తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, లైంగిక వేధింపులు, దాడులు, కుటుంబాలలో వస్తున్న సమస్యలు, మంచినీరు గ్యాస్ తదితర సమస్యల పై ఐద్వా నిరంతరం పనిచేస్తుందని అన్నారు. మహిళల సమస్యల పరిష్కారానికై ఐద్వా సంఘంలో సభ్యులుగా చేరి సంఘాన్ని బలోపేతం చేసుకోవాలని అన్నారు. పట్టణ కార్యదర్శి గద్దె ఉమశ్రీ మాట్లాడుతూ ఇప్పటికే సంఘం మహిళలపై జరుగుతున్న దాడులు, లైంగిక వేధింపులు, డ్వాక్రా గ్రూపుల రుణాల సమస్యలు, కుటుంబాలలో మద్యం సష్టిస్తున్న అలజడులపై, జనావాసాల మధ్య మద్యం దుకాణాలు తొలగించాలని తదితర సమస్యలపై పనిచేసి అనేక విజయాలను సాధించిందని అన్నారు. స్థానిక సమస్యలపై పనిచేసి పట్టణంలోని అన్ని వార్డులకు సంఘాన్ని విస్తరించాలని అన్నారు. సిఐటియు పల్నాడు జిల్లా నాయకులు గుంటూరు విజయ కుమార్ మాట్లాడుతూ మహిళలపై దాడులు, అత్యాచారాలు అరికట్టాలంటే మహిళల తమ హక్కులు చట్టాల అమలుకై ఐక్యంగా పోరాడాలని అన్నారు. చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అనుముల వీరబ్రహ్మం మాట్లాడుతూ కుటుంబ ఆదాయంలో అధిక భాగం మద్యం దుకాణాలకే పోస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో పాల్గొన్న ప్రతినిధి సావిత్రి మాట్లాడారు. మహాసభలో మద్యం మత్తు పదార్ధాలను అరికట్టాలని, బెల్ట్ షాపులను రద్దు చేయాలని తీర్మానాన్ని మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. అనంతరం ఈ మహాసభలో 13 మందితో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కమిటీ పట్టణ అధ్యక్ష కార్య దర్శులుగా కె.సుధారాణి, గద్దె ఉమశ్రీను ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా ధరణికోట విమాల, ఉపాధ్యక్షులుగా మునగాజ్యోతి, సహాయ కార్యదర్శిగా జె స్పందన లను ఎన్నుకున్నారు.

ఐద్వా జెండాను ఆవిష్కరిస్తున్న ఇంజం అరుణ

యూనివర్సిటీల్లో పరిణామాలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నేతాజీ

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నేతాజీ

ప్రజాశక్తి - మంగళగిరి

అమరావతి రాజధానిలో యూనివర్సిటీలలో జరుగుతున్న పరిణామాలపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వై.నేతాజీ డిమాండ్ చేశారు. సిపిఎం మంగళగిరి పట్టణ కమిటీ సమావేశం సోమవారం రాత్రి మంగళగిరి సిపిఎం కార్యాలయంలో సిపిఎం జిల్లా నాయకులు ఎస్.ఎస్.చంగయ్య అధ్యక్షతన జరిగింది. నేతాజీ మాట్లాడుతూ అమరావతి రాజధానిలోని విట్, ఎస్ఆర్ఎం ఇతర యూనివర్సిటీలలో విద్యార్థులు లక్షల రూపాయలు ఫీజులు చెల్లించి విద్యాభ్యాసం చేస్తున్నారని అన్నారు. కానీ వసతులు మాత్రం అందుకు తగ్గట్టుగా లేవని అన్నారు. విద్యార్థులు అనుమానస్పద మృతి చెందినప్పటికీ ప్రభుత్వం సమగ్ర విచారణ జరపడం లేదని అన్నారు. యూనివర్సిటీలలో మెస్‌లో విద్యార్థులకు నాణ్యతలేని, అపరిశుభ్రమైన ఆహారాన్ని పెడుతూ వారి అనారోగ్యాలకు కారణం అవుతున్నారని విమర్శించారు. వేలాది మందికి టిఫిన్, భోజనం వసతి కల్పిస్తున్న యూనివర్సిటీలలో ప్రభుత్వం తరఫున తనిఖీలు చేసే అధికారం ఉండాలని అన్నారు. 15 రోజుల క్రితం విట్ యూనివర్సిటీలో అపరిశుభ్రమైన ఆహారం విద్యార్థులకు పెట్టడంతో విద్యార్థులు పెద్ద ఎత్తున ఆందోళన చేశారని, అది మరవక ముందే ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో నాణ్యతలేని ఆహారం పెడుతున్నారు అంటూ విద్యార్థుల ఆందోళన దిగటం యూనివర్సిటీ యాజమాన్యాల నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. లక్షలాది రూపాయలు ఫీజులను వసూలు చేస్తూ విద్యార్థుల గురించి పట్టించుకోవడం లదని విమర్శించారు. అదేవిధంగా ప్రభుత్వం వారికి తక్కువ రేటుకి భూములు ఇవ్వడాన్ని విమర్శించారు. ఇతర రాష్ట్రాల విద్యార్థులు కూడా ఇక్కడ చదువుకుంటున్నారని అన్నారు. వందల ఎకరాలను తక్కువ రేటుకు భూములు ఇవ్వడం సరికాదన అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఆహార పదార్థాలను తనిఖీలు చేసే అధికారులను నియమించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పోలింగ్ చట్టంలో ఉన్న విధంగా రాజధానిలో నిర్మించిన యూనివర్సిటీలో రాజధాని ప్రాంత విద్యార్థులకు రాయితీలు అమలు చేయాల్సి ఉన్నప్పటికీ అమలు చేయడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా యూనివర్సిటీల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో సిపిఎం పట్టణ కార్యదర్శి వి.వి.జవహర్ లాల్, సిపిఎం సీనియర్ నాయకులు జె.వి.రాఘవులు, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై.కమలాకర్, ఎం.బాలాజీ, పట్టణ కమిటీ సభ్యులు ఎం.నాగేశ్వరావు, టి.శ్రీరాములు, ఎస్.గణేష్ పాల్గొన్నారు.

అధ్యయనం చేస్తున్న సాధికార మంత్రిత్వ శాఖ అధికారులు

నేషనల్ ఎస్‌సి ఫెలోషిప్స్ నిర్వహణపై అధ్యయనం

ప్రజాశక్తి - ఏఎన్‌యు

భారత ప్రభుత్వ సామాజిక న్యాయం సాధికారత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అందిస్తున్న నేషనల్ ఎస్సీ ఫెలోషిప్ నిర్వహణపై సోమవారం అధ్యయనం జరిగింది. ఈ మేరకు మంత్రిత్వ శాఖ ఢిల్లీ నుంచి పరిశోధకులు అశోక్ ఎ.ఎన్.యు.ను సందర్శించారు. వర్సిటీలో నేషనల్ ఎస్సీ ఫెలోషిప్ తీసుకునే పరిశోధకులతో ఆయన మాట్లాడారు. వీరి నుంచి ఫెలోషిప్స్ నిధులు విడుదల, ఫెలోషిప్స్ వల్ల పరిశోధనల మెరుగు, ఫెలోషిప్స్ పొందేందుకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అనే అంశాలతో కూడిన ఫీడ్బ్యాక్ ను తీసుకున్నారు. వర్సిటీలో జెఆర్ఎఫ్, ఎస్ఆర్ఎఫ్ ఫెలోషిప్పులను 16 మంది పొందుతున్నట్లు గుర్తించారు. వారందరితో కలిసి గ్రూప్ డిస్కషన్ నిర్వహించారు. ఇందులో ఇతర విశ్వవిద్యాలయాలలో ఫెలోషిప్ పొందుతున్న వారి కంటే ఏఎన్యూ నుంచి ఫెలోషిప్స్ పొందుతున్న పరిశోధకులు చేస్తున్న పరిశోధనలపై మంత్రిత్వ శాఖ ప్రతినిధి అశోక్ సంతఅప్తి వ్యక్తం చేశారు. పరిశోధకులు తమకు అందిస్తున్న ఫెలోషిప్స్ పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆర్ట్స్, సైన్స్, ఇంజనీరింగ్ కళాశాలల ప్రిన్సిపల్స్ ఆచార్య ఎం. సురేష్ కుమార్, ఆచార్య కె. వీరయ్య, ఆచార్య సిహెచ్ లింగరాజు, డాక్టర్ అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్, యూజీసీ కోఆర్డినేటర్ ఆచార్య వై.అశోక్ కుమార్ తదితరులు ఫెలోషిప్స్ పొందుతున్న పరిశోధకులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు పరిశోధనల మెరుగు కోసం పరిశోధన పత్రాలను వివిధ జాతీయ అంతర్జాతీయ జర్నల్స్ లో ప్రచురించాలన్నారు. సెమినార్లలో పాల్గొని కొత్త కొత్త విషయాలను తెలుసుకోవాలని సూచించారు తద్వారా అకడమిక్ పరంగా ఉన్నత స్థానానికి చేరుకోవచ్చునని పేర్కొన్నారు. అనంతరం విసి ఆచార్యకే గంగాధరరావు, రెక్టార్ ఆచార్యకే. రత్న షీలా మణి, రిజిస్టర్ ఆచార్య జి. సింహాచలం, ఓఎస్డి ఆచార్య ఆర్ వి ఎస్ ఎస్ ఎన్ రవికుమార్‌లను మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో అంబేద్కర్ సిబ్బంది డాక్టర్ వి.శ్రీనివాస్, పరిశోధకులు పాల్గొన్నారు.

'చలో విజయవాడ'ను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - తుళ్లూరు

రవాణారంగంలో ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 19న తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఆటో డ్రైవర్లు పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు రాజధాని డివిజన్ అధ్యక్షులు ఎం రవి విజ్ఞప్తి చేశారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు జెట్టి నరేష్ అధ్యక్షతన సోమవారం హైకోర్టు సమీపంలో జరిగిన సమావేశంలో రవి మాట్లాడుతూ ఆటో రంగంపై తీవ్ర ప్రభావం చూపుతున్న జీవో నెంబర్ 21ని రద్దు చేయాలని కోరారు. పెంచిన అన్ని రకాల ఫీజులు,పెనాల్టీలు తగ్గించాలని అన్నారు. వాహన ఫిట్ నెస్, ఎ టి ఎస్ ఆటోమేటిక్ ట్రాక్‌లు ప్రైవేటు వారికి ఇవ్వడాన్ని రద్దు చేయాలని, వాహన ఫిట్ నెస్ ప్రక్రియను ప్రభుత్వమే నిర్వహించాలని కోరారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రవేశపెట్టిన నేపథ్యంలో నష్టపోతున్న ఆటో డ్రైవర్ల అందరికీ వాహన మిత్ర ద్వారా రూ.25 వేలు వెంటనే అందజేయాలని రవి కోరారు. సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని అన్నారు. సిఐటియు అఖిల భారత 18వ మహాసభలు విశాఖపట్నంలో జరుగుతున్న సందర్భంగా జనవరి 4న విశాఖలో జరగనున్న కార్మిక మహా ప్రదర్శనలో కార్మిక వర్గం పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని రవి కోరారు. సమావేశంలో ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు పి.శ్రీను, వి.కాశయ్య, ఎస్.నాగరాజు, మరియా రావు, భాషా, బి.తులసి బాబు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఐటియు రాజధాని డివిజన్ అధ్యక్షులు ఎం. రవి

సాగుకు, తాగుకు పనికిరాకుండా రెండు దశాబ్దాలుగా

ప్రజాశక్తి - ఫిరంగిపురం

మండలంలోని బేతపూడి గ్రామం హరిదాసుల కాలనీ మధ్యలో నిరుపయోగంగా ఉన్న చెరువుని సిపిఎం పార్టీ జిల్లా నాయకులు సోమవారం పరిశీలించారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సర్వే నంబరు 208 లో ఆరు తరాల నుండి ఆరు ఎకరాల పంట భూమిని పండించుకుంటూ జీవనం కొనసాగిస్తున్న మనీ 2001-2002 సంవత్సరంలో అప్పటి కలెక్టర్ హీరాలాల్ సామారియ ఆధ్వర్యంలో చెరువు తవ్వగా చట్టు బండలు పడడంతో వదిలేశారని రెండు దశాబ్దాల కాలంగా తాగునీటికి పనికి రాకుండా వ్యవసాయం చేసుకోవడానికి వీలు లేకుండా నిరుపయోగంగా ఉన్న చెరువులో జమ్మూ పిచ్చి కంప పెరిగి ప్రజలు బహిర్భూమికి ఉపయోగిస్తున్నారని అసాంఘిక కార్యకలాపాలకు ఉపయోగించుకుంటున్నారని, చెరువు నుండి వచ్చే దుర్వాసనకు బేతపూడి గ్రామానికి దగ్గరగా ఉన్న గుండాలపాడు అగ్రహారంలోని ప్రజలు సైతం అనేక రోగాల బారిన పడుతున్నామని, రెండు గ్రామాల ప్రజలకు ఇబ్బందిగా ఉందని రెండు కాలనీలలోనికి పాములు తేళ్ల చేరి నివాసం ఉంటానికి అసౌకర్యంగా ఉందని, ఇటీవల ప్రధాన మంత్రి జలజీవన్ మిషన్‌లో భాగంగా జిల్లా అధికారులు చెరువును పరిశీలించి మంచినీటికి పనికిరాదని తెలిపారని స్థానిక ప్రజలు సిపిఎం పార్టీ నాయకులకు తమ ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు స్పందించి చెరువును పూడ్చి ఇల్లు లేని పేదలకు ఇళ్ల స్థలాలకు హై స్కూల్ కు కళాశాలకు పశువుల వైద్యశాలకు గ్రామానికి ఉపయోగపడే విధంగా చేయాలని సిపిఎం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా సిపిఎం సెక్రటేరియట్ సభ్యులు ఈమని అప్పారావు ఫిరంగిపురం మండల కార్యదర్శి షేక్ మస్తాన్వలి బేతపూడి వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి సిహెచ్ నాగరాజు అధ్యక్షులు డి.మల్లేశ్వరరావు, గుండాలపాడు వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి డి.సుబ్బారావు, అధ్యక్షులు సిహెచ్ నాగేంద్రబాబు, సభ్యులు ఎం.కోటేశ్వరమ్మ. ఈ. పుల్లమ్మ పి.సుబ్బులు నరేంద్ర, పుష్పాంజలి, గోవిందు బాబు, డి.నాగదుర్గ, శివమ్మ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

చెరువును పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

వినతిపత్రం అందజేస్తున్న వస్త్ర వ్యాపారులు

తెనాలి రోడ్డు విస్తరణను ఆపండి.. నేతన్నలకు చేయుతనివ్వండి..

ప్రజాశక్తి - మంగళగిరి

తెనాలి రోడ్డు నివాసులు, హ్యాండ్‌లూమ్ వ్యాపారులు, చిరు వ్యాపారస్తులు రోడ్డు విస్తరణ ప్రతిపాదనను తక్షణమే రద్దు చేసి "హ్యాండ్‌లూమ్ వాకింగ్ స్ట్రీట్"గా ప్రకటించాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్‌కు వస్త్ర వ్యాపారులు సోమవారం వినతిపత్రం అందజేశారు. కోవిడ్, రాజధాని లేకపోవడం, వస్త్ర పరిశ్రమ సంక్షోభం తదితర కారణాలతో దశాబ్ద కాలంగా తాము అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నామని, ఇటీవల తమ వ్యాపారాలు మెరుగుపడుతున్నాయని విన్నవించారు. ఈ సందర్భంగా రోడ్డు విస్తరణ చేస్తే షాపులు కోల్పోయి వందలాది చిన్న వ్యాపారులు, చేనేత వ్యాపారులు, కార్మికులు తమ జీవనోపాధి కోల్పోయే ప్రమాదం ఉందని వాపోయారు. అందుకే 98శాతం కంటే ఎక్కువ మంది రోడ్డు విస్తరణకు ఇవ్వలేమని లిఖితపూర్వకంగా తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారని, పైగా ఈ రోడ్డులో ఉన్న పలు ఆలయాలు, మతపరమైన స్థలాలు, ఖబరస్తాన్ దెబ్బతినే ప్రమాదముందని తెలిపారు. మంగళగిరి తెనాలి రోడ్డును వాకింగ్ స్ట్రీట్‌గా అభివృద్ధి చేస్తే చేనేత వారసత్వాన్ని కాపాడటమే కాకుండా పర్యాటకాన్ని ప్రోత్సహించవచ్చని ప్రతిపాదించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ నిర్వహణ కోసం ప్రత్యామ్నాయ మార్గాలను అభివృద్ధి చేయాలని, చేనేత దుకాణాలను రక్షించాలని విజ్ఞప్తి చేశారు.



స్మార్ట్ రేషన్ కార్డులు అందజేస్తున్న అధికారులు

స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

ప్రజాశక్తి - తాడికొండ

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డులను సోమవారం మండలంలోని పలు రేషన్ దుకాణంలలో రెవెన్యూ అధికారులు పంపిణీ చేశారు .మండలంలో 46 రేషన్ షాపులు ఉండగా22,575 కార్డుల పంపిణి జరగనుంది. కార్యక్రమంలో వీఆర్వోలు మాల్యాద్రి, బ్రహ్మయ్య, నాయకులు ఆలపాటి బాలయ్య, ముక్కెర శ్రీనివాసరావు, సాంబశివరావు, బుల్లయ్య, శంకర్రావు, సాంబయ్య పాల్గొన్నారు.

జెండా వూపి అంబులెన్స్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్ నాగలక్ష్మి

అంబులెన్స్‌ను ప్రారంభించిన కలెక్టర్

ప్రజాశక్తి - గుంటూరు

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ సహకారంతో అత్యవసర ఆరోగ్య సేవలను అందించేందుకు భవ్య సంస్థ ద్వారా అందించనున్న వెంటిలేటర్ సౌకర్యం ఉన్న అంబులెన్స్‌ను కలెక్టర్ నాగలక్ష్మి సోమవారం ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈ అంబులెన్స్ పేదలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో జేసీ ఎ.భార్గవ్ తేజ, డిఆర్ఓ ఎన్.ఎస్.కె. ఖాజావలి, డిఎంహెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి, డీసీహెచ్ఎస్ డాక్టర్ బి.వి.రంగారావు, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.ఎస్.వి. రమణ, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ సిహెచ్.విజయ్ ప్రకాష్, 108 డిస్ట్రిక్ట్ మేనేజర్ పి.బాలకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపికైన విద్యార్థులు

జాతీయస్థాయి ఫ్లోర్‌బాల్ పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట మండలం జొన్నలగడ్డ గ్రామ పరిధిలోని కె-రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు జాతీయస్థాయి ఫ్లోర్ బాల్ పోటీలకు ఎంపికయ్యారని ప్రిన్సిపల్ బర్నబాస్ సోమ వారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ అండర్ -14 బాలికల విభాగంలో ఎన్.గురుహంసిని, బొల్లా యశస్వినీ, ఎస్.లీలాలోహిత అండర్ -19 బాలుర విభాగంలో 9వ తరగతి విద్యార్థి వెంకట కోటేశ్వరరావు ఎంపికయ్యారన్నారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన తమ విద్యార్థులు ఈనెల 4 నుండి 7 వ తేదీ వరకు బీహార్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీలలో ఆంధ్రరాష్ట్రం తరపున తమ విద్యార్థులు ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. స్కూల్ ఛైర్మన్ నాతాని నాతాని వెంక టేశ్వర్లు మాట్లాడుతూ తమ స్కూల్‌లో విద్యార్థులకు అత్యాధునిక నాణ్యత ప్రమాణాలతో విద్యనందించడంతో పాటు క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. జాతీయస్థాయి పోటీలలో సత్తా చాటి రాష్ట్రానికి, పల్నాడు జిల్లాకు, పాఠశాలకు తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతులు గడించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. జాతీయస్థాయి పోటీలలో పాల్గొనున్న విద్యార్థులను పాఠశాలల్లో అభినందన సభ ఏర్పాటు చేసి సత్కరించారు. డైరెక్టర్ కోమటినేనినాసరయ్య, క్యాంపస్ ఇంచార్జి కోట బాపూజీ, వ్యాయామ ఉపాధ్యాయుడు ఎం.కిషోర్ బాబు, శేష గిరి, మహిత పాల్గొన్నారు.

కమిషనర్‌కు వినతిపత్రం అందిస్తున్న వార్డు వాసులు

సైడు కాల్వలు నిర్మించండి

ప్రజాశక్తి - మాచర్ల

మూడోవ వార్డులో సైడు కాలువలు లేక మురుగునీరు రోడ్లపై పారుతుందని, తక్షణమే సైడు కాల్వలు నిర్మించాలని వార్డు ప్రజలు సోమవారం మున్సిపల్ కమిషన్ డి.వేణు బాబుకు వినతిపత్రాన్ని అందించారు. వారు మాట్లాడుతూ స్థానిక మూడవ వార్డు పీర్లచావిడి ప్రాంతంలో సరైన సైడు కాల్వలు లేక మురుగునీరు రోడ్లపై నిలిచి, దుర్గంధంతో ఇబ్బంది పడుతున్నట్లు చెప్పారు. మురుగునీరు నిలిచిపోవటం వలన దోమలు వ్యాప్తిచెంది విషజ్వరాల బారిన పడుతున్నట్లు తెలిపారు. అతిసార, కలరా వంటి అంటువ్యాధులు వ్యాప్తి చెందే అవకాశముందని అధికారులు స్పందించి మురుగు కాల్వలు నిర్మించాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో షేక్ అమీన్‌వలి, షరీఫ్, లక్ష్మీనారాయణ, జాని, మస్తాన్, లలిత, సైదాబి, బాజి, రహిమూన్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నేడు ఎల్‌ఆర్‌ఎస్ అవగాహన సమావేశం

ప్రజాశక్తి - మాచర్ల

పట్టణ పరిధిలోని అనధికార లేఔట్, ప్లాట్ల యజ మానులకు మంగళవారం మధ్యాహ్నం మూడు గంటలకు స్థానిక మున్సిపల్ కార్యాలయంలో అవగాహన సమావేశం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ డి.వేణుబాబు సోమ వారం ఒక ప్రకటనలో తెలిపారు. అనధికార లేఔట్లు, ప్లాట్లను క్రమబద్ధీకరించుకొనకు ఎల్‌ఆర్‌ఎస్ (లేఔట్ రెగ్యూలరైజేషన్ స్కీం) ద్వారా ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. ఎల్‌ఆర్ ఎస్ పథకం ద్వారా లభించే ప్రయోజనాలు, విధానాలు, నమోదు ప్రక్రియపై అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. అనధికార లేఔట్లు, ప్లాట్ల యజమానులు తప్పకుండా హాజరు కావాలని కమిషనర్ వేణుబాబు కోరారు.

వృద్ధురాలికి పెన్షన్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

సత్తెనపల్లిలో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ...

ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పట్టణంలోని 1, 8, 11, 27 వార్డుల్లో సోమవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు లబ్ధిదారులకు స్వయంగా అందించారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయ కత్వంలో సామాజిక పెన్షన్లు గణనీయంగా పెంచారన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల ద్వారా రాష్ట్రంలో 63.61లక్షల మంది ప్రయోజనాలు పొందుతున్నారని తెలిపారు. సెప్టెంబర్ 1న రాష్ట్ర వ్యాప్తంగా రూ. 2,746.52కోట్లు విడుదల చేసి 63.61 లక్షల మందికి పెన్షన్లు పంపిణీ చేశారన్నారు. కొత్తగా 7,872 మంది వితంతు పెన్షన్ ప్రయోజనాలు పొందే వారికి అదనంగా రూ.3.15 కోట్లు కేటాయించారన్నారు. ఆర్డీఓ కె.మధులత, నాయకులు అంకమ్మ చౌదరి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

ఎన్టీఆర్ భరోసా పింఛలను ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ సోమవారం పంపిణీ చేశారు. పట్టణంలోని 20వ వార్డులో ఇంటింటికి తిరిగి లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని చెప్పారు. వికలాంగుల పింఛన్లు తొలగిస్తున్నారని వైయస్సార్ పార్టీ నాయకులు ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. వికలాంగులందరికీ పింఛన్లు అందజేశామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆనంద్ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

యడ్లపాడులో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు..

ప్రజాశక్తి - యడ్లపాడు

యడ్లపాడు మండలంలోని బోయపాలెంలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు. అనతరం మీడియాతో మాట్లాడారు. రూ.4 వేల నుంచి రూ.15వేల వరకు పింఛన్లు ఆందజేయడం, గత ప్రభుత్వం ఆర్థిక కష్టాలను అధిగమిస్తూ ప్రజలకు సంక్షేమపథకాలు అందివ్వడం చంద్రబాబుకే సాధ్యమైందన్నారు. కొండవీడు కోటను జాతీయస్థాయి పర్యాటక ప్రదేశంగా అభివృద్ధి చేసే బాధ్యత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. ఎంపీడీవో హేమలత దేవి,యడ్లపాడు మండల ఎమర్వో జెట్టి విజయశ్రీ, అధికారులు జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ టీడీపీ కరీముల్లా,యడ్లపాడు మండల పార్టీ అధ్యక్షులు కామినేని సాయిబాబు, సొసైటీ చైర్మన్లు మద్దినేని సుబ్బారావు, రైతు అధ్యక్షులు వీరరెడ్డి, కందిమల్ల రఘు రామారావు, వడ్డేపల్లి శివశంకర్, శ్రీనివాస్‌రెడ్డి, పోపూరి రాఘవయ్య, పోపూరి వెంకట రతయ్య, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జెండా ఊపి 108ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అరవిందబాబు

అధుతన వాహనాలతో మెరుగైన సేవలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లాకు మంజూరైన అధునాతన 108 వాహనాల ద్వారా క్షతగాత్రులకు మెరుగైన సేవలు అందించే అవకాశం ఉందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. పట్టణంలోని టిడిపి నియోజకవర్గ కార్యాల యం వద్ద సోమవారం నరసరావుపేటకు మంజూరైన అడ్వాన్స్‌డ్ లైఫ్‌సపోర్ట్ 108వాహనాన్ని ఎమ్మెల్యే జెండాఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పల్నాడు జిల్లాకు మొత్తం 8 అడ్వాన్స్‌డ్ లైఫ్ సపోర్ట్ 108 వాహనాలు మంజూరైనట్లు తెలిపారు. ప్రస్తుతం జిల్లాలోని 28 మండలాలకు 108 వాహనాలు 30సేవలందిస్తున్నాయని అన్నారు. వీటిలో 8అడ్వాన్స్ లైఫ్‌సపోర్ట్, 21 బేసిక్ లైఫ్ సపోర్ట్, నవజాత శిశువుల కోసం ఒక నీమోలెటర్ 108 వాహనం ఉన్నాయని వెల్లడించారు. ఈ వాహనాల కోసం 67 మంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ సిబ్బంది, 68 మంది డ్రైవర్లు సేవలందిస్తున్నారని తెలిపారు. కొత్తగా ప్రారంభించిన 108 వాహనంతో పాటు, మంజూరైన మిగి లిన ఏడు అడ్వాన్స్‌డ్ లైఫ్‌సపోర్ట్ వాహనాలు వారంరోజుల్లో జిల్లాకు చేరుకుంటాయని పేర్కొన్నారు. ప్రభుత్వ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ లక్కిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, 108 జిల్లా మేనేజర్ నాగదీప్ పాల్గొన్నారు.

69వ జీవిత బీమా వారోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

69వ జీవిత బీమావారోత్సవాలు మాచర్ల పట్టణ ఎల్ఐసి శాటిలైట్ ఆఫీసులో సోమవారం ఘనంగా నిర్వహించారు. బ్రాంచ్ మేనేజర్ నాగేంద్ర బాబు, డెవలప్‌మెంట్ అధికారులు జ్యోతి ప్రజ్వలన చేసి, పాలసీదారులు, సంస్థ ఘనతకు కారకులైన ఏజెంట్లకు 69వ జీవితబీమా వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నాగేంద్ర బాబు పాలసి దారులనుద్దేశించి మాట్లాడుతూ ప్రైవేట్ సంస్థలను నమ్మవద్దనీ, 68 సంవత్సరాల నుండి ఎల్ఐసి పాలసీదారులకు సేవలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందింది అన్నారు. 14 దేశాల్లో మొత్తం 2048 బ్రాంచీలు, 91,606 మంది ఉద్యోగస్తులు, 14లక్షల, 86 వేల851 మంది ఏజెంట్లు తమ వ్యాపార దక్షతతో సంపాదిం చిన మొత్తం నిఖర ఆస్తులు 56,22, 929.99 కోట్లు కాగా, లైఫ్‌ఫండ్ రూ.47,84, 941.86 కోట్లు, ప్రీమియంపై ఆదాయం రూ. 4,88, 148.17 కోట్లని పేర్కొ న్నారు. డెవలప్‌మెంట్ ఆఫీసర్లు బి. కొండా నాయక్, వి సత్యనారాయణ, ఇ. మారుతీ రావు, రామావత్ బిచ్చాలునాయక్, ఎల్ఐసి ఏజెంట్లు కేపీ సిద్ధమరాజు, పోలా ప్రసాద్‌రావు పందిరి శ్రీనివాసరావు, ఓరుగంటి చెన్న కేశవరావు, డి. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అంచనాలకు మించి లడ్డూ వేలం

ప్రజాశక్తి - యడ్లపాడు

స్థానిక పెద్ద బజార్లో గల గణేష్ ఉత్సవ కమిటీ తెలుగు యువత యడ్లపాడు ఆధ్వర్యంలో గణపతి వద్ద ఏర్పాటు చేసిన లడ్డూ వేలం పాట అంచనాలకు మించి ధరలు పలుకుతున్నాయి. యడ్లపాడు గ్రామానికి చెందిన కల్లూరి అదినారాయణ రూ.లక్ష ఒక వెయ్యి, రెండవ లడ్డు బత్తుల జగదీష్ రూ.31వేలకు పాడారు. వంకాయలపాడు గ్రామంలోని గణనాధుని వద్ద జరిగిన వేలం పాటలో అడపాల శ్రీను రూ.33వేలకు లడ్డూ వేలం పాడారు. చెంఘీస్ఖాన్పేట గ్రామంలోని పోలేరమ్మ గుడివద్ద ఏర్పాటు చేసిన గణనాధుని లడ్డూ బశల గోపికృష్ణ రూ. 23వేలకు పాడటం జరిగింది.

వేలం పాటలో లడ్డును పాడుకున్న కల్లూరి ఆదినారాయణ

మున్సిపల్ వెహికల్ షెడ్యూల్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కన్నా

అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవం

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ సోమవారం ప్రారంభించారు. సత్తెనపల్లి పట్టణంలోని వడ్డవల్లి సుద్ధ భావివద్ద రూ.35 లక్షలతో నూతనంగా నిర్మించిన మున్సిపల్ వాహనాల షెడ్‌ను ప్రారంభించారు. 13వవార్డు పొట్టి శ్రీరాములు పార్కులో రూ.15.5లక్షలతో నూతనంగా నిర్మించిన మొదటి అంతస్తు భవనాన్ని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ప్రారంభించారు. టిడిపి పట్టణ అధ్యక్షులు మస్తాన్వలి టిడిపి నాయకులు దరువు నాగేశ్వరావు యెలినేడి రామస్వామి వార్డు కౌన్సిలర్లు మున్సిపల్ కమిషనర్ ఆనంద్ పాల్గొన్నారు.

ప్రహరీని ప్రారంభిస్తున్న ఎంపిడిఓ శ్రీనివాసరావు

పాఠశాల ప్రహరీ ప్రారంభం

ప్రజాశక్తి- రెంటచింతల

మండల పరిషత్ పాఠశాలకు పూర్తయిన ప్రహరీని సోమవారం ఎంపీడీవో సిహెచ్. శ్రీనివాసరావు ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ప్రహరీ నిర్మాణానికి రూ.లక్షను దాత ఇగుటూరి రాజశేఖర్‌రెడ్డి విరాళంగా ఇచ్చారన్నారు. ఇప్పటికే జడ్పీ పాఠశాల నిర్మాణానికి లక్షలు విలువచేసే ఎకరం భూమిని కేటాయించిన విషయాన్ని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ-2 శివ నాగేశ్వరరావు సత్యనారాయణ రెడ్డి చేరెడ్డి కోటిరెడ్డి హెచ్‌ఎం భారతి బుచ్చిరెడ్డి లింగారెడ్డి పాల్గొన్నారు.

చిన్నారికి ఆర్థిక సాయం అందజేస్తున్న ఆదూరు ఇన్నారెడ్డి

ఆపరేషన్ కోసం ఆర్థిక సాయం

ప్రజాశక్తి -రెంటచింతల

రెంటచింతలలోనే అంబేద్కర్ కాలనీ మండల పరిషత్ పాఠశాలలో మూడోతరగతి చదువుతున్న డేగల మెర్సీకి శస్త్ర చికిత్స నిమిత్తం మాజీ మార్కెట్‌యార్డ్ వైస్ చైర్మన్ ఆదూరు ఇన్నారెడ్డి రూ.5వేల ఆర్థిక సాయం చేసినట్లు హెచ్‌ఎం లేళ్ల శ్రీనివాసరావు తెలిపారు. కడుపులోని చిన్న పేగులకు ఇన్ఫెక్షన్ చేరడంతో ఆపరేషన్ అవసరమైందని తెలిపారు.

నేడు డాన్స్ బేబీ డాన్స్ పోటీలు

ప్రజాశక్తి - మాచర్ల

వినాయక చవితి నవరాత్రుల సందర్భంగా శ్రీ సీతారామ గణేష్ సేవ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి డాన్స్ బేబీ డాన్స్ పోటీలు నిర్వహిస్తున్నట్లు కమిటీ నిర్వాహకులు ఓరుగంటి పురుషోత్తం, వాసవి దత్ తెలిపారు. ఈ పోటీలో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి రూ. 5వేలు శ్రీకష్ణ జనరల్ హాస్పిటల్ ఎండి డాక్టర్ గుర్రం రాజశేఖర్ ండ్డి అందజేస్తారన్నారు. రెండవబహుమతి రూ.3 వేలు ప్రతిభ, వికాస్, పల్నాడు జూనియర్ కాలేజీ నిర్వాహకులు, మూడవ బహుమతి రూ. 2 వేలు ఎస్ ఎస్ డెంటల్ నిర్వాహకులు అందజేయనునట్లు తెలిపారు. కన్సిలేషన్ బహుమతులను ఆర్య వైశ్య సంఘ నాయకులు కంభంపాటి అనిల్‌కుమార్ అందజేయన్నట్లు పేర్కొన్నారు. జానపద, కల్చరల్ విభాగాలలో పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సోలో డాన్స్, డ్యూయెట్ డ్యాన్స్, గ్రూప్ డాన్స్ విభాగాలలో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోటీలలో పాల్గొనే వారు 9030428896,9490332454 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

అధ్వానంగా అంతర్గత రోడ్లు..

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి పట్టణ పరిధిలో ఎన్నో సంవత్సరాలుగా అంతర్గత రోడ్లు అధ్వానంగా తయారయ్యాయి. అనేక సంవత్సరాలుగా మంగళగిరి పట్టణంలో సిసి రోడ్లను అభివృద్ధి చేశారు. నాలుగు సంవత్సరాల క్రితం మంగళగిరిలో అన్ని వీధుల్లో పైప్ లైన్లు వేయడానికి రోడ్లను పగులగొట్టారు. వాటర్ పైప్ లైన్లు కోసం జరిగింది. తాగునీటి కుళాయిల ఏర్పాటు చేసుకున్న వారికి కొత్తగా పైప్ లైన్ వేసి తాగునీటి సరఫరా ఏర్పాటు చేయడం జరిగింది. వాటితో పాటు నాలుగు సంవత్సరాల క్రితం ఉన్న ప్రభుత్వం నీళ్ల వాడకం బట్టి మీటర్లను బిగించడానికి ఆనాటి ప్రభుత్వం చర్యలు తీసుకున్నారు. ఆ సందర్భంగా పైప్ లైన్ నిర్మాణం కొరకు రోడ్లను పగలగొట్టి నిర్మాణం చేపట్టారు. అయితే ఈ రోడ్లపై నడిచేవారు, ద్విచక్ర వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. వర్షం పడితే వాహనాలు నడపటానికి ఇబ్బందులు పడుతూ ఒక్కసారి వాహనాల టైర్లు జారి పడిపోతున్నారు. అనేకసార్లు అధికారుల దృష్టికి నాలుగు సంవత్సరాల నుండి ప్రజలు తీసుకెళుతూనే ఉన్నారు. కూటమి నాయకులు ఎన్నికలకు ముందు గుంతలు పడ్డ రోడ్లు అంటూ నిరసన వ్యక్తం చేయడం జరగింది. అధికారంలోకి వస్తే గుంటలు పడ్డ రోడ్లను మరలా నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చి 15 నెలలు కావస్తున్నప్పటికీ ఇంతవరకు వాటి గురించి పట్టించుకోవడంలేదని పట్టణ ప్రజలు విమర్శిస్తున్నారు. పట్టణంలో ఉన్న వీటి గురించి మాత్రం అధికారులు గానీ, కూటమి నాయకులు గానీ పట్టించు కోవడంలేదని విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు కలగజేసుకొని ఈ రోడ్లను నిర్మాణం చేయాలని కోరుతున్నారు. పట్నంలో అంతర్గత రోడ్లన్నీ ఇదే విధంగా ఉన్నాయి.

మంగళగిరి పట్టణంలో అంతర్గత రోడ్ల దుస్థితి

మాట్లాడుతున్న అప్పారావు

వ్యవసాయ కార్మిక సంఘం నూతన కమిటీ

ప్రజాశక్తి - ఫిరంగిపురం

సిపిఎం పార్టీ గుంటూరు జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి ఈమని అప్పారావు ఆధ్వర్యంలో బేతపూడి, గుండాలపాడు గ్రామాల వ్యవసాయ కార్మిక సంఘం నాయకులను సోమవారం ఎన్నుకున్నారు. కార్యదర్శిగా సిహెచ్. నాగరాజు, అధ్యక్షులుగా డి.మల్లేశ్వరరావు, గుండాలపాడు గ్రామానికి కార్యదర్శిగా డి.సుబ్బారావు, అధ్యక్షులుగా సిహెచ్.నాగేంద్రబాబులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం నాయకులకు రెండు గ్రామాల ప్రజలు తమ సమస్యలను తెలిపారు. సంబంధిత అధికారులు స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని రెండు గ్రామాల ప్రజలు కోరారు. ఈ కార్యక్రమంలో ఫిరంగి పురం మండలం కార్యదర్శి షేక్ మస్తాన్వలి గుంటూరు జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి ఈమని అప్పారావు, రెండు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

భూలక్ష్మిని సన్మానిస్తున్న జవ్వాది కిరణ్‌చంద్

ఆరుద్ర భూలక్ష్మికి సన్మానం

ప్రజాశక్తి - మంగళగిరి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియామకమైన ఆరుద్ర భూలక్ష్మిని మంగ ళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జవ్వాది కిరణ్ చంద్ మాటాడుతూ "స్వచ్ఛమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో ఆరుద్ర భూలక్ష్మి కీలకపాత్ర పోషిస్తారని, రాష్ట్ర ప్రజలకు మరింత సేవలు అందిస్తారని నమ్ముతున్నాం. కార్యక్రమంలో మాదాల రమేష్ బాబు, భావన శ్రీనివాసరావు, బొర్రా శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఓట్ల చోరీపై నిగ్గు తేల్చాలి

ప్రజాశక్తి - తాడేపల్లి

కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఓటు చోరీపై నిగ్గు తేల్చాలని సిపిఐ మంగళగిరి నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య డిమాండ్ చేశారు. సోమవారం తాడేపల్లి సిపిఐ పార్టీ కార్యాలయంలో(నీలం రాజశేఖర్ రెడ్డి భవన్లో) కామ్రేడ్ బుర్రముక్కు సర్వారెడ్డి 11వ వర్ధంతి సభ సిపిఐ తాడేపల్లి ప్రాంత సహాయ కార్యదర్శి తుడిమెల్ల వెంకటయ్య అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ మంగళగిరి మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, సిపిఐ తాడేపల్లి ప్రాంత సహాయ కార్యదర్శి ముసునూర్ సుహాస్ తదితరులు పాల్గొన్నారు.

కుట్టు శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్ల పంపిణీ

ప్రజాశక్తి- పెదనందిపాడు

స్థానిక తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఉత్తర అమెరికా తెలుగు సంఘం (నాట్స్) వారి సహకారంతో మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ నాలుగవ బ్యాచ్ ముగింపు సందర్భంగా సోమవారం సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి విజ్ఞాన కేంద్రం ట్రస్ట్ కన్వీనర్ దొప్పలపూడి రమేష్ బాబు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా పిఎఎస్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గుర్రం వీరరాఘవయ్య, విజ్ఞాన కేంద్రం కో కన్వీనర్ కొత్త వెంకటశివరావు, నాయకులు జంపని రామారావు పాల్గొన్నారు. అనంతరం మూడు దశాబ్దాలుగా పెదనందిపాడులో విద్యావ్యాప్తికి విశేష కృషి చేస్తున్న, కృత్రిమ మేధ ఇతర అంశాలపై చేసిన కృషికి గుర్తింపుగా విశిష్ట విద్యావేత్త అవార్డు అందుకున్న సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ గుర్రం వీర రాఘవయ్య విజ్ఞాన కేంద్రం తరపున అభినందన, సన్మానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వీర రాఘవయ్య మాట్లాడుతూ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తుండటం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. మహిళల ఆర్థిక అభివఅద్ధికి, స్వావలంబనకు ఈ కార్యక్రమాలు దోహదం చేస్తాయని తెలిపారు. విజ్ఞాన కేంద్రం కన్వీనర్ రమేష్ బాబు మాట్లాడారు. ఈ కార్యక్రమాలకు తోడ్పాటు అందిస్తున్న నాట్స్ పూర్వ అధ్యక్షులు నూతి బాపయ్య చౌదరి, గ్రామ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. 15వ తేదీ వరకు జ్యూటు బ్యాగులు, చేతి సంచులు ఉచిత శిక్షణను విజ్ఞాన కేంద్రంలో అందిస్తున్నట్లు, ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విజ్ఞాన కేంద్రం కో కన్వీనర్ కొత్త వెంకటశివరావు, తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రం సభ్యులు ముద్దన వెంకటేశ్వర్లు, మర్రి లక్ష్మి, పి భువనేశ్వరి, పోపూరి సుధీర్, కుట్టు శిక్షణ టీచర్ కొర్రపాటి లక్ష్మి, షేక్ ముబీనా, మచ్చ లక్ష్మి స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

సర్టిఫికెట్లు అందజేస్తున్న వీర రాఘవయ్య తదితరులు

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

పట్టణంలోని పలు ఎరువులు దుకాణాలను అధికారులు సోమవారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. స్థానిక మార్కెట్ యార్డులోని జిడిసిఎంఎస్ కేంద్రంలో ఎరువుల సరఫరాను గుంటూరు జిల్లా విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పరిశీలించినట్లు తెనాలి వ్యవసాయ అధికారి కె.సుధీర్ బాబు తెలిపారు. మారీస్ పేట, సుల్తానాబాద్‌లోని మణికంఠ ఎంటర్‌ప్రైజెస్, అవుతు కులందర్ రెడ్డి దుఖాణాల్లోని రికార్డులను అధికారులు పరిశీలించారు. ఎరువులు సరఫరాలో ఎటువంటి జాప్యం లేదని, రైతులకు అందాల్సిన యూరియ యార్డులో నిక్షిప్తమై ఉందన్నారు. ఎరువులు సరఫరాలో అంతరాయం కలగ కుండా జిల్లా వ్యాప్తంగా పలు యార్డులను సందర్శిస్తున్నట్లు వ్యవసాయ అధికారి సిహెచ్.ఆదినారాయణ పేర్కొన్నారు. విజిలెన్సు అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు కె.చంద్రశేఖర్, పి.శివాజీ తనిఖీల్లో పాల్గొన్నారు.

జిడిసిఎంఎస్ గోడౌన్లో నిల్వలను పరిశీలిస్తున్న అధికారులు

నంది పాఠశాలలో జాతీయ పోషకాహార దినోత్సవం

ప్రజాశక్తి - పెదనందిపాడు

జాతీయ పోషకాహార దినోత్సవం పురస్కరించుకొని స్థానిక నంది పాఠశాలలో విద్యార్థులకు పోషకాహారం పై, ఎలాంటి ఆహారాన్ని తీసుకోవాలి అనే విషయంపై అవగాహన సదస్సు సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెదనందిపాడు సచివాలయం బి2 చెందిన ఏఎన్ఎం అనంత భాగ్యలక్ష్మి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ విద్యార్థులు పౌష్టికాహారం తీసుకోవాలని, అది సహజ సిద్ధంగా లభించే ఆకుకూరలు, ఎక్కువ పోషక విలువలు కలిగిన పండ్లు, మసాలా తక్కువగా ఉండే ఆహారం తీసుకోవడం వల్ల మనం ఆరోగ్యంగా ఎక్కువ రోజులు జీవించవచ్చని, తెలిపారు. ప్రధానోపాధ్యాయులు పోపూరి రామాంజనేయులు మాట్లాడుతూ నేటి సమాజంలో మనం ఆరోగ్యంగా ఉంటే ధనవంతులుగా ఉన్నట్లే అని మంచి పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు సరోజినీ, త్రివేణి, ధనలక్ష్మి విద్యార్థులకు సమతుల్యమైన ఆహారం గురించి, ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు గురించి, వివరించారు. నంది స్కూల్ ప్రెసిడెంట్ శ్రీకాళహస్తి సత్యనారాయణ జాతీయ పోషకాహార దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు తన సందేశం అందించారు.

కుంచనపల్లిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ఎంటిఎంసీ పరిధిలోని కుంచనపల్లి గ్రామంలో కొత్త గా ఎన్టీఆర్ భరోసా పింఛన్ లబ్ధిదారులైన పలువురికి సోమవారం టిడిపి, జనసేన నాయకులు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి కుంచనపల్లి గ్రామ అధ్యక్షులు కానుగోలు కోటేశ్వరరావు, టిడిపి గ్రామ ప్రధాన కార్యదర్శి బిరుదు గడ్డ రమేష్, జనసేన నాయకులు తోటకూర ప్రవీణ్, కొవ్వూరి సురేష్, పసుపులేటి అశోక్ గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పింఛన్లు పంపిణీ చేస్తున్న టిడిపి, జనసేన నాయకులు

దీక్షల్లో పాల్గొన్న కార్మికులు

272వ రోజుకు చేరిన దీక్షలు

ప్రజాశక్తి - తాడేపల్లి

చట్ట ప్రకారం తమకు రావాల్సిన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు సోమవారం నాటికి 272వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలను సిఐటియు పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు, యూనియన్ నాయకులు కె.స్టీవెన్, షేక్ సుభాని, వై.సాంబశివరావు, డి.నాగేశ్వరావు, బి.సూర్యప్రకాష్ ప్రారంభించారు. దీక్షలలో డి.నాగమల్లీశ్వరి, బి.భూలక్ష్మి, వై. రమాదేవి, ఈ శరమ్మా, షేక్ ఇమాంబి కూర్చున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కార్మికుల సమస్య పట్ల ప్రభుత్వం ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. కార్యక్రమంలో బి.అంకయ్య, తుపాకుల నాగేశ్వరావు, ఆరిఫ్, పిచ్చయ్య, పి.హనుమంతరావు, కె.కిరణ్, డి.సువర్ణకుమారి, దుర్గాభవాని, రిబ్కా, శారదా పాల్గొన్నారు.

నేటి నుంచి ప్యారీ కంపెనీ గేటు మూసివేత

ప్రజాశక్తి - తాడేపల్లి

రైల్వే ట్రాక్ మరమ్మతుల నిమిత్తం ఈనెల రెండో తేదీ నుండి 9వ తేదీ వరకు వారం రోజులు పాటు ప్యారీ కంపెనీ గేటును మూసి వేయనున్నట్లు సీనియర్ సెక్షన్ ఇంజనీర్ కార్యాలయం, తెనాలి అధికారులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎల్‌సి గేట్ నెంబర్3, 10 కిమీ, 424/12-14 గేటు మూసివేయడంతో వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను చూసుకోవాలని దక్షిణ మధ్య రైల్వే అధికారులు కోరారు.

శ్రీనివాసరావును సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

రాష్ట్ర ప్రధానోపాధ్యాయుల సంఘం ప్రధాని కార్యదర్శిగా గుత్తా శ్రీనివాసరావు

ప్రజాశక్తి - తుళ్లూరు

స్థానిక కె.వి.ఆర్. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుత్తా శ్రీనివాసరావు రాష్ట్ర ప్రధానోపాధ్యాయుల సంఘం ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని సోమవారం పాఠశాలలో ఉపాధ్యాయులు, గ్రామస్థులు శ్రీనివాసరావును ఘనంగా సత్కరించారు. అంకిత భావంతో విధులు నిర్వర్తించే సీనియర్ హెచ్‌ఎం శ్రీనివాసరావు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా ఎన్నిక కావడం గర్వంగా ఉందని ప్రశంసించారు. కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు ప్రసాద్, రాజశేఖర్, కొప్పుల రమేష్, రాయపూడి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కె.శ్రీనివాసరావు, నిడుముక్కల హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కె.వి.కోటేశ్వరరావు, తుళ్లూరు క్లస్టర్ సిఆర్‌పిలు షేక్ బుడేసాహెబ్, పి.ఆనందరావు పాల్గొన్నారు.

ఇందిరా నగర్‌లో ఘనంగా గణేషుని నిమజ్జనం

ప్రజాశక్తి - మంగళగిరి

నిమజ్జనంలో పాల్గొన్న నాయకులు

స్థానిక ఇందిరానగర్ మున్సిపల్ స్కూలు వద్ద ప్రతిష్ఠించిన గణనాథునికి నిమజ్జన మహోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. ఆరుద్ర సుబ్బా రావు, కోగంటి బాబి, మాదాల వెంకటకృష్ణ, విగ్రహ దాత పాములపాటి శివారెడ్డి, బాల గణపతి యూత్, టిడిపి సీనియర్ నాయకులు ఉయ్యూరు ఫణీంద్ర రెడ్డి,తాడిబోయిన వెంకటేశ్వరరావు, గైరబోయిన శ్రీనివాసరావు, పాలపర్తి రామారావు, తోట నాగరాజు, తోట వాసు, ఆరుద్ర గోపి, ఆరుద్ర సదాశివరావు, రెడ్డి శ్రీను, ఆరుద్ర శివాజీ, పాలకాయల బాలకోటయ్య, తోట గోపి పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న కమిషనర్

గ్రీవెన్స్‌కు క్షేత్ర స్థాయి అధికారులు హాజరుకావాలి : కమిషనర్

ప్రజాశక్తి - గుంటూరు

గుంటూరు నగరపాలకసంస్థలో ప్రతి సోమవారం జరిగే గ్రీవెన్స్‌కు విభాగాధిపతులతో పాటు క్షేత్ర స్థాయి అధికారులు కూడా హాజరు కావాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. సోమవారం జిఎంసి ప్రధాన కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించి, 24 అర్జీలు స్వీకరించారు. ఆయా అర్జీలను సంబంధిత అధికారులకు అందజేసి, సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. తొలుత డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమంలో ఫోన్‌లో 32 అర్జీలు స్వీకరించారు. కమిషనర్ మాట్లాడుతూ గ్రీవెన్స్ అర్జీల పరిష్కారంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు డి.శ్రీనివాస రావు, సిహెచ్.శ్రీనివాస్, బి.శ్రీనివాసరావు, సిటిప్లానర్ రాంబాబు, ఇన్‌చార్జి ఎస్ఈ సుందర్రామిరెడ్డి, ఎంఓహెచ్ (ఇన్‌చార్జి) రామారావు, మేనేజర్ బాలాజీ బాషా పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చాంద్ బాషా

సిపిఎస్, జిపిఎస్‌ను రద్దు చేయాలి

ప్రజాశక్తి - గుంటూరు

సిపిఎస్, జిపిఎస్ రద్దు చేయాలని ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల ఐక్యవేదిక జిల్లా చైర్మన్ చాంద్‌భాషా కోరారు. సోమవారం అంకమ్మనగర్‌లోని అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2004 నుండి ఉద్యోగులకు, ఉపాధ్యాయులకూ సిపిఎస్ గుదిబండగా మారిందన్నారు. సిపిఎస్‌ను రద్దు చేయాలని కోరితే గత ప్రభుత్వం జిపిఎస్ విధానాన్ని తీసుకొచ్చి మరొక గుదిబండను మెడకు చుట్టిందన్నారు. సిపిఎస్, జిపిఎస్‌కు తేడా లేదన్నారు. ఎమ్మెల్యేలు, ఎంపిలకు ఐదేళ్ల పనిచేసినా పెన్షన్ ఇస్తున్నారని, 30 సంవత్సరాల పాటు ప్రభుత్వ ఉద్యోగిగా సేవలు అందిస్తే పెన్షన్ లేకపోవటం దారుణం అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా పునరాలోచించాలని, సమావేశంలో సంయుక్త కార్యదర్శి లక్ష్మీనారాయణ, నగర శాఖ అధ్యక్షులు నాగేశ్వరరావు, నగర సహాయ అధ్యక్షులు కోటేశ్వరరావు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ పెద రత్తయ్య మహిళా విభాగం అధ్యక్షురాలు హేమలత తదితరులు పాల్గొన్నారు.

'చలపతి' అధ్యాపకులు శ్రీనివాసరెడ్డికి డాక్టరేట్

ప్రజాశక్తి - గుంటూరు

డాక్టరేట్ అందుకున్న అధ్యాపకులు శ్రీనివాసరెడ్డి

లాంలోని చలపతి ఇంజినీరింగ్ కాలేజిలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజినీరింగ్ విభాగం అసిసోయేట్ ప్రొఫెసర్ తిప్పిరెడ్డి శ్రీనివాసరెడ్డికి నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ పాట్నా పిహెచ్‌డి పట్టా అందచేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.చంద్ర శేఖర్ అన్నారు. ఆయన నీటి అడుగున శబ్ద సెన్సార్ నెట్‌వర్క్‌తో కలిసి, స్థితిస్థాపక స్థానికీకరణ వ్యూహాలపై పరిశోధన చేశారన్నారు. ప్రొఫెసర్ ఎ.రాజీవ్‌కుమార్ పర్యవేక్షణలో శ్రీనివాసరెడ్డి పరిశోధన చేశారన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాసరెడ్డిని చలపతి విద్యా సంస్థల అధినేత వై.వి.ఆంజనేయులు, సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ వై.సుజిత్‌కుమార్, ఈసిఈ విభాగాధిపతి డాక్టర్ కె.వి.రామారావు అధ్యాపకులు అభినందించారు.

ఫిర్యాదుల పరిష్కారంలో నిర్లిప్తత చూపొద్దు : కలెక్టర్

ప్రజాశక్తి - గుంటూరు

ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్‌లో ఇచ్చిన ఫిర్యాదుల పరిష్కారంలో నిర్లిప్తత చూపకుండా గుణాత్మకంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అధికారులకు సూచించారు. సోమవారం కలక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, జాయింట్ కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ, డిఆర్ఓ ఎన్.ఎస్.కె.ఖాజావలి, డిప్యూటీ కలెక్టర్లు లక్ష్మీకుమారి, గంగరాజు, గుంటూరు ఆర్‌డిఒ కె.శ్రీనివాసరావు, ఈ.డీ ఎస్సీ కార్పొరేషన్ శ్రీనివాస్ ప్రజల నుండి 220 ఫిర్యాదులను స్వీకరించారు. అర్జీలను సకాలంలో పరిష్కరించకపోతే సంబంధిత అధికారిపై చర్యలు తీసుకుంటామన్నారు. శాఖల వారీగా పెండింగ్ దరఖాస్తులను

దివ్యాంగుల నుండి అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ నాగలక్ష్మి

జాయింట్ కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా దివ్యాంగుల వద్దకు కలెక్టర్ స్వయంగా వెళ్లి పిటిషన్ స్వీకరించారు. విభిన్న ప్రతిభావంతులను 2016 వికలాంగుల హక్కు చట్టం ప్రకారం ప్రతి మూడు నెలల కొకసారి జిల్లా అధికారులతో

గ్రీవెన్స్‌లో 220 ఫిర్యాదులు

సమావేశం ఏర్పాటు చేయాలని, అలింకో క్యాంప్ జరిగినా ఇంత వరకు వాహనాలు ఇవ్వలేదని, నెలలో ఒకసారైనా దివ్యాంగులకు ప్రత్యేక గ్రీవెన్స్ ఏర్పాటు చేయాలని, అంత్యోదయ కార్డులు ఇప్పించాలని, దివ్యాంగులకు కాలనీలు ఏర్పాటు చేయాలని అర్జీదారులు తమ అర్జీ ద్వారా జిల్లా కలెక్టర్‌ను కోరారు. సంబంధిత అధికారులకు పంపి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని దివ్యాంగులకు జిల్లా కలెక్టర్ భరోసా కల్పించారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ జ్యోతిబసు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఎండిపోతున్న పంటలను కాపాడాలి



గుంటూరు రూరల్ మండలంలోని జొన్నలగడ్డలో లాం డ్రాప్ నుండి పారుతున్న పంట కాల్వలో తూటికాడ, జమ్ము, రెల్లుగడ్డి తొలగించి సాగునీరు అందించాలని, ఎండిపోతున్న పంటలను కాపాడాలని రైతు సంఘం నాయకులు కోరారు. సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.అజయ్ మాట్లాడుతూ గ్రామంలో కాల్వలో నీరు సరిగా పారకపోవటంతో 500 ఎకరాల వరి ఎండిపోతుందని చెప్పారు. ఇప్పటికే ఎకరానికి రూ.15వేలు పెట్టుబడి పెట్టారని, కౌలు రైతులు మరో రూ.20వేలు అదనంగా కౌలు చెల్లించారన్నారు. ఇప్పుడు పంట ఎండిపోతే తీవ్రంగా నష్టపోతారన్నారు. అధికారులకు, నీటి సంఘాల అధ్యక్షుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవట్లేదన్నారు. ఒక వైపు అధిక వర్షాలతో పంటలు మునుగుతుంటే జొన్నలగడ్డలో మాత్రం నీరు లేక పంటలు ఎండిపోతున్నాయన్నారు.

అప్పు ఇచ్చి.. ఇంటిని ఆక్రమించారు

అప్పు ఇచ్చిన వారు దౌర్జన్యంగా ఇంటిని ఆక్రమించి, నాపై తప్పుడు కేసు పెట్టారని, తనకు న్యాయం చేయాలంటూ పెదకాకానికి చెందిన కూరాకుల సత్యనారాయణ ఫిర్యాదు చేశాడు. కూరాకుల అల్లూరయ్య, పద్మ, వాసుదేవ్, కృష్ణచైతన్య వద్ద రూ.23 లక్షలు అప్పుగా తీసుకొని ప్రతి నెలా రూ.10ల వడ్డీ చొప్పున గత మూడు సంవత్సరాలుగా చెల్లిస్తున్నానని, అయితే ఇటీవల ఆర్థిక పరిస్థితి బాలేకపోవటం వల్ల ఆరు నెలల నుండి వడ్డీ చెల్లించట్లేదన్నారు. దీంతో ఖాళీ పత్రాలతో తనతో బలవంతంగా సంతకం పెట్టించుకొని, తానపై తప్పుడు కేసు బనాయించి, జైలుకు పంపించారన్నారు. నేను జైల్లో ఉన్న సమయంలో తన భార్య, నలుగురు పిల్లలను, మా అమ్మను బెదిరించి, కొట్టి నా ఇంటిని ఆక్రమించారన్నారు. అప్పు ఇచ్చిన వారి నుండి తనకు ప్రాణహాని ఉందన్నారు. కావున తగిన విచారణ చేసి, తనకు న్యాయం చేయాలని కోరారు.

దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఎల్ఐసి

ప్రజాశక్తి - గుంటూరు

జాతీయకరణ నాటి నుండి దేశంలోని మౌలిక రంగాలకు కోట్లాది రూపాయల పెట్టుబడులను సమకూరుస్తూ దేశాభివఅద్ధిలో ప్రభుత్వ రంగ ఎల్ఐసి ముఖ్య భూమిక పోషించడం అభినందనీయమని హిందూ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్. విశ్వం అన్నారు. ఎల్ఐసి 69వ వార్షికోత్సవాలను అరండల్‌పేటలోని ఎల్ఐసి కార్యాలయంలో సోమవారం ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ 22 ప్రైవేటు బీమా కంపెనీలతో గత 25 సంవత్సరాలుగా పోటీ పడుతూ బీమా మార్కెట్లో ఎల్ఐసి అగ్రగామి సంస్థగా నిలబడటానికి కోట్లాది మంది పాలసీదారుల విశ్వసనీయత వల్లనే సాధ్యపడిందని అన్నారు. దేశ ఆర్థిక విస్తఅత ప్రయోజనాల కోసం ఎల్ఐసి మరింతగా శక్తివంతం కావాలని ఆయన ఆకాంక్షించారు. బ్రాంచి మేనేజర్ పి.తిరుమలరావు మాట్లాడుతూ పాలసీదారుల సేవలకు సంబంధించి సాంకేతికత విషయంలో ఎన్నో మార్పులు ఎల్ఐసి తీసుకు వచ్చిందన్నారు. మహిళా ఏజెంట్ల కోసం

మాట్లాడుతున్న ప్రొఫెసర్ విశ్వం

బీమా సఖి పేరుతో నూతన పథకాన్ని ఇటీవల ప్రారంభించినట్లు తెలిపారు. ఒక్క రోజులో 5,88,107 పాలసీ సేకరించి గిన్నిస్ ప్రపంచ రికార్డును ఎల్ఐసి నెలకొల్పిందని తెలిపారు.వారోత్సవాల సందర్భంగా ప్రత్యేక సేవా కేంద్రాన్ని హిందూ కళాశాల ప్రిన్సిపాల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ అధికారులు మహమ్మద్ రఫీ, టి. శ్రీనివాసరావు, ఎన్. విజయకుమార్, జి. కిషోర్ కుమార్, వి.వి.కే.సురేష్, దీప్తి కిరణ్మయి, జ్యోత్స్న, ఎన్. విజయలక్ష్మి, కె.సౌజన్య, డి.వి.రవి కుమార్, జె.రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

ప్రజాశక్తి - పెదకాకాని

మహిళలకు స్మార్ట్ రేషన్ కార్డులు అందిస్తున్న ఎమ్మెల్యే, నాయకులు

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డులను మండల కేంద్రమైన పెదకాకానిలో ఎమ్మెల్యే డి.నరేంద్రకుమార్ సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 2500 మంది రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోగా 1780 మందికి స్మార్ట్ రేషన్ కార్డులు అందించామని, అధికారులతో చర్చించి మిగతా వారికీ వచ్చేలా చూస్తామని అన్నారు. వరదలు వచ్చినప్పుడు అధికారులు, ప్రజా ప్రతినిధులు పూర్తి సహాయక చర్యల్లో ఉన్నారని చెప్పారు. పెదకాకాని-వెనిగండ్ల రహదారి మరమ్మతులు త్వరలో చేపడతామన్నారు. కార్యక్రమంలో తహాశీల్ధార్ పి.కృష్ణకాంత్, ఎంపిడిఒ ఆర్.శ్రీనివాసరావు, జనసేన నాయకులు వి.మార్కండేయులుబాబు, డిప్యూటీ ఎంపిడిఓ శ్రీనివాసరావు, డిప్యూటీ తహాశీల్ధార్ ప్రసాద్, టిడిపి మండల అధ్యక్షులు వి.మురళికృష్ణ, నాయకులు సుశీలరావు, మోసిన్ పాల్గొన్నారు.

అందుబాటులో రైతులకు సరిపడా యూరియా : కలెక్టర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లాలో యూరియా కొరత లేదని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు స్పష్టం చేశారు. జిల్లాలో ఖరీఫ్ సీజన్ కు గానూ 34,556 మెట్రిక్ టన్నుల వినియోగం అంచనా వేయగా, ప్రభుత్వం ఇప్పటికే 34,418 టన్నులు సరఫరా చేసిందన్నారు. యూరియా, డీఏపీ, కాంప్లెక్స్ వంటి అన్ని రకాల ఎరువులు కలిపి జిల్లాకు 1,09,347 మెట్రిక్ టన్నులు మంజూరు కాగా ఇప్పటి వరకూ ప్రస్తుతం 58,673 మెట్రిక్ టన్నుల ఎరువులు సరఫరా చేశామని, మరో 50,674 మెట్రిక్ టన్నుల నిల్వలు అందుబాటులో ఉన్నాయన్నారు. అనవసర భయాలతో అవసరానికి మించి యూరియా కొనుగోళ్లకు రైతులు దూరంగా ఉండాలన్నారు. సాగుకు తగ్గట్టు ఎరువులు వాడేలా రైతులను ప్రోత్సహించాలని అధికారులను ఆదేశించారు. యూరియా సరఫరాలో అవకతవకలు, అక్రమ నిల్వలపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. యూరియా అక్రమాలను అరికట్టేందుకు మండల స్థాయిలో తనిఖీ బఅందాలు ఏర్పాటు చేశామన్నారు. సోమవారం ఉదయం స్థానిక కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అధికారులకు జిల్లా కలెక్టర్ పలు ఆదేశాలు జారీ చేశారు. రేషన్ దుకాణాలలో సరుకుల పంపిణీలలో అవతవకలు అరికట్టాలని రెవెన్యూ, పౌర సరఫరాల శాఖ అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో నిర్వహిస్తున్న స్వమిత్ర సర్వే వేగవంతం చేయాలని ఎంపీడీవోలను ఆదేశించారు. ప్రతి రోజూ సర్వే జరుగుతున్న విధానంపై కనీసం 5 మంది నుండి అభిప్రాయాలు స్వీకరించాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ బి.రవి ని ఆదేశించారు. ప్రభుత్వ ఉద్యోగులలో నైపుణ్యాలను పెంపొందించే ఐగాట్ కర్మయోగి తరగతులను పూర్తిచేయాలన్నారు.

రైతులు ఆందోళన చెందవద్దు
జిల్లా వ్యవసాయాధికారి నాగేశ్వరరావు

ప్రజాశక్తి - గుంటూరు

జిల్లాలో రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉందని, ఆందోళన చెందవద్దని జిల్లా వ్యవసాయాధికారి ఎ.నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుత ఖరీఫ్ కాలానికి 1,93,350 ఎకరాల విస్తీర్ణంలో ప్రధాన పంటలైన వరి, పత్తి సాగు అవుతాయన్నారు. జిల్లాలో రైతులకు అవసరానికి మించి ఇప్పటికే సరఫరా చేశామన్నారు. ఇంకా 1774 టన్నుల యూరియా చిల్లర వర్తకుల వద్ద, 2014 టన్నులు టోకు వర్తకుల వద్ద మొత్తం 3788.68 టన్నులు అందుబాటులో ఉందన్నారు. రైతులకు కావాల్సిన ఎరువులు ఎప్పటికప్పుడు రైతు సేవా కేంద్రాలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, జిల్లా సహకార మార్కెటింగ్ సంఘాల ద్వారా మార్క్‌ఫెడ్ వారు పంటసాగు ఆధారంగా సరఫరా చేయటం జరుగుతుందన్నారు. కావున రైతులు తమ గ్రామంలోని సంబంధిత ఆర్‌ఎస్‌కె కేంద్రాలను సంప్రదించి యూరియా పొందవచ్చని, ఎక్కడైనా యూరియా దొరకని ఎడల సంబంధిత వ్యవసాయధికారిని సంప్రదించాలన్నారు. రైతులకు అవసరమైన యూరియా అందించటానికి, బ్లాక్ మార్కెట్‌ను నిరోధించటానికి జిల్లా స్థాయి అధికారుల పర్యవేక్షణలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. యూరియా అధిక ధరలకు విక్రయించే వారి వివరాలు ప్రత్యేక నిఘా అధికారులకు తెలియజేవచ్చయని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. జిల్లా వ్యవసాయాధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మానిటరింగ్ సెల్ (8331056906)కు రైతులు నేరుగా ఫిర్యాదు చేయొచ్చన్నారు.